


Truth of News

# సూర్య వాస్తవం

RNI NO : APTEL/25/A0239

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | గుంటూరు | సంచిక : 272 | మంగళవారం 24 మార్చి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## రైతులకు పూర్తిగా రుణమాఫీ చేసే ప్రతిపాదన లేదు

### - కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:

రైతులకు పూర్తిగా రుణమాఫీ చేసే ఎలాంటి ప్రతిపాదన కూడా ప్రభుత్వం వద్ద పరిశీలనలో లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంట్‌లో తెలిపారు. అయితే రైతుల ఆర్థిక పరిస్థితులను బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, వీటిలో కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) ద్వారా సకాలంలో తగినంత రుణం అందించడం కూడా ఒకటి మంత్రి తెలిపారు. అలాగే, సవరించిన వడ్డీ రాయితీ పథకం (ఎంఐఎస్ఎస్) కింద రూ 3 లక్షల వరకూ రుణాన్ని రాయితీ వడ్డీ రేట్లకు

- మిగతా 2లో..

## ఉద్రిక్తతలు తగ్గించేందుకు యత్నం

### - దౌత్యం, చర్చలనే సమస్యను పరిష్కరించుకోవాలి
### - లోక్‌సభలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:

దౌత్యపరమైన అంశంలో భారత్ స్పష్టంగా ఉందని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. దౌత్యం, చర్చలనే సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితిపై మోడీ సోమవారం లోక్‌సభలో మాట్లాడారు. యుద్ధం నుంచి ఉద్భవించే పరిస్థితులకు ఛానళ్లు ప్రభావం చూపనున్నట్లు తెలిపారు. ఆ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఐక్యంగా ఉండడంతో పాటు సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితిని కొందరు అడ్వాన్‌టేజ్‌గా తీసుకునే అవకాశాలు ఉన్నాయని,



అందుకే శాంతి భద్రతలను సరైన రీతిలో మానిటర్ చేయాలని చెప్పారు. గత దశాబ్దం కాలం నుంచి ఇలాంటి సంక్షోభాన్ని

- మిగతా 2లో..



## ప్రధాని మోడీ వంద శాతం అమెరికాతో రాజీపడ్డారు

### - పశ్చిమాసియాపై మోడీ ప్రసంగం
### రాహుల్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్ - సూర్య వాస్తవం:

పశ్చిమాసియా యుద్ధ పరిస్థితులపై పీఎం మోడీ లోక్ సభలో మాట్లాడిన విషయం తెలిసిందే.

- మిగతా 2లో..

# ఎల్పీజీ నుంచి పీఎన్జీకి మారేలా యాక్షన్ ప్లాన్

### - శ్రీకాకుళం-కాకినాడ పైప్ లైన్ పునరుద్ధరణకు చర్యలు
### - ఈ నెల 26వ తేదీ కల్లా పంట నష్టంపై నివేదిక ఇవ్వండి
### - ఏఐ ఇంటిగ్రేషన్‌తో మెరుగైన ప్రజా సేవలకు ఆస్కారం
### - ఆర్టీజీఎస్ సమీక్షలో అధికారులతో సీఎం చంద్రబాబు

అమరావతి - సూర్య వాస్తవం

ప్రస్తుతం ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమస్యను ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మళ్లడమే సరైన పరిష్కారమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ), విద్యుత్ పరికరాల వినియోగం పెరిగేలా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రతీ ఇంటికీ పీఎన్జీ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఎల్పీజీ సరఫరా, అకాల వర్షాలతో తలెత్తిన పంట నష్టంపై సోమవారం క్యాంపు



కార్యాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పీఎన్జీ విస్తరణ కోసం 2.34 లక్షల కనెక్షన్లు అందుబాటులో

- మిగతా 2లో..



## ఉద్యోగులకు రూ.1.20 కోట్ల బీమా

### - సీపెక్స్ సర్వే ఆధారంగా అందరికీ రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా
### - ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వెల్లడి
### - విద్యుత్ ఉద్యోగ బాధిత కుటుంబాలకు రూ.కోటి చొప్పున చెక్కుల పంపిణీ

హైదరాబాద్ - సూర్య వాస్తవం

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రవేశపెట్టిన రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా పథకం దేశ చరిత్రలోనే చారిత్రక నిర్ణయమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు సోమవారం అసెంబ్లీ హాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి రూ.కోటి చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా సీఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దురదృష్టవశాత్తు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉందని అన్నారు. యజమానిపై ఆధారపడిన జీవితాలు తారుమారవుతున్న తీరును గమనించిన తమ ప్రభుత్వం, మంత్రి వర్గంలో చర్చించి ఈ

- మిగతా 2లో..



## ఏపీపై నమ్మకం ఉంచినందుకు ధన్యవాదాలు..

### - ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలో పవన్

అమరావతి - సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన జరిగింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద రాజయ్యపేటలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్రానికి భారీ పెట్టుబడులు

- మిగతా 2లో..

## కొత్త ఆలోచనలతో రండి... పరిశ్రమలు పెట్టండి

- 'ఉక్కు' శక్తిగా మారనున్న నక్కపల్లి
- ఇక్కడ స్టీల్‌ప్లాంట్‌కు కాదు... స్టీల్ సిటీకే పునాది వేశాం
- అర్సెలార్ మిట్టల్ -- నిప్పన్ స్టీల్‌ప్లాంట్
- శంకుస్థాపన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు




నక్కపల్లి - సూర్య వాస్తవం

'నక్కపల్లి ప్రాంతంలో దేశంలోనే అతిపెద్ద ఉక్కు పరిశ్రమ రాబోతోంది. ఉక్కు రంగంలో నక్కపల్లి ఉక్కు శక్తిగా మారబోతోంది. ఇది ఒక చరిత్ర. ఈ ప్రాంత వాసులు చాలా అదృష్టవంతులు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశ్రమలకు ఎపి బెస్ట్ ప్లేస్ అని పేర్కొన్నారు. 'కొత్త ఆలోచనలతో రండి... పరిశ్రమలు పెట్టండి' అని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో చందనాడ రెవెన్యూ పరిధిలో ఆర్సెలార్ మిట్టల్ -- నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు కేంద్ర ఉక్కు శాఖ

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి




## లేఖపై సమాధానం చెప్పలేని జగన్

### -- వైఎస్ షర్మిల

అమరావతి - సూర్య వాస్తవం

ఆస్తుల విషయంలో విజయమ్మ లేఖపై సమాధానం చెప్పలేని జగన్.. వైసిపి నేతలతో మాట్లాడిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తనకు ఆస్తులు ఎజెండా కాదని, ఆస్తుల కోసం రాజకీయం చయడం లేదన్నారు. వివేకా హత్య గురించి తాను

- మిగతా 2లో..

# ఉద్రిక్తతలు తగ్గించేందుకు యత్నం

(మొదటిపేజీ తరువాయి)

ఎదుర్కొనేందుకు ప్రాధాన్యత ఇచ్చామని, దీనిలో భాగంగా ముడి చమురు స్టోరేజీని పెంచామని అన్నారు. భారత్ వద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నుల స్ట్రాటజిక్ రిజర్వ్ పెట్రోల్ ఉందని ప్రధాని వెల్లడించారు. ఇది ఆయిల్ కంపెనీల వద్ద ఉన్న రిజర్వ్‌లకు సంబంధం లేనిదని ఆయన తెలిపారు. గడిచిన 11 ఏండ్ల కాలంలో రిఫైనరీ కేపాసిటీ కూడా పెంచుకున్నామని తెలిపారు. వ్యవసాయంపై కూడా పశ్చిమాసియా యుద్ధ ప్రభావం పడుతుందని, అయినా ప్రభుత్వం కావాల్సినంత ఫెర్టిలైజర్‌ను సమకూర్చు తోందని అన్నారు. రైతులపై కోవిడ్ లాంటి పరిస్థితుల ప్రభావం పడకుండా చూస్తున్నామని తెలిపారు. రైతులను ఆదుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. పశ్చిమా సియాలో యుద్ధం మొదలైన తర్వాత నుంచి ఇప్పటి వరకు 3.75 లక్షల మంది భారతీయులు తిరిగి వచ్చినట్టు చెప్పారు. కేవలం ఇరాన్ నుంచి 1000 మంది భారతీయులు సురక్షితంగా వచ్చినట్టు వెల్లడించారు. దీంట్లో ఎంబీబీఎస్ చదువుతున్న 700 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. పశ్చిమా సియా ప్రభావాన్ని తగ్గించేందుకు స్వల్ప కాలిక, మధ్యశ్రేణి, దీర్ఘకాలిక వ్యూహాలను అనుసరిస్తున్నట్టు చెప్పారు.యుద్ధం జరుగుతున్న పశ్చిమాసియాలో పరిస్థితులు ఆందోళనాకరంగా ఉన్నట్టు ప్రధాని తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభం పట్ల భారత పార్లమెంట్ ఒకే స్వరాన్ని వినిపించాలన్నారు. ఆ సంక్షోభం మొదలై మూడు వారాలు దాటిందని, ఆ ప్రభావం ప్రతి ఒక్కరిపై చూపుతోందని, యుద్ధం జరుగుతున్న దేశాలతో భారత్‌కు కీలకమైన వ్యాపార లావాదేవీలు ఉన్నట్టు ఆయన చెప్పారు. భారత్ వద్ద 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోలియం రిజర్వ్‌లు ఉన్నాయని, ఇథనాల్ బ్లెండింగ్ వల్ల గతంతో పోలిస్తే భారత్ సుమారు 4.5 కోట్ల బ్యారళ్ల ఇంధనాన్ని తక్కువగా దిగుమతి చేసుకుంటోందని మోడీ తెలిపారు.

## రైతులకు పూర్తిగా
# రుణమాఫీ చేసే ప్రతిపాదన లేదు

(మొదటిపేజీ తరువాయి)

అందిస్తున్నాయని, వీటిని సకాలంలో తిరిగి చెల్లించే వారికి అదనపు ప్రోత్సహకాలను కూడా అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఆర్‌బీఐ మార్గదర్శకాల మేరకు పూచీకత్తు లేని స్వల్పకాలిక వ్యవసాయ రుణాలను రూ. 1.60 లక్షల నుంచి రూ 2 లక్షలకు కేంద్రం పెంచిందని మంత్రి తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి మొదలైన పంటల బీమా, భూమి కలిగిన రైతులకు ప్రత్యక్ష నగదు బదిలీ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే, మరోక ప్రశ్నకు సమాధానం ఇస్తూ సైనికులకు ఇచ్చే వైకల్య పింఛనకు సంబంధించి ఆదాయపు పన్ను మినహాయింపు ఇప్పటికీ అమల్లో ఉందని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. 2025 ఆదాయపు పన్ను చట్టంలో దీనికి సంబంధించిన కొత్త నిబంధనను జత చేర్చినట్లు మంత్రి వెల్లడించారు. ఈ ఏడాది జనవరి 31 నాటికి వైకల్యంతో సైనిక రంగం నుంచి పదవీ విరమణ చేసిన సాయుధ దళాల సిబ్బంది సంఖ్య 1,47,263గా మంత్రి తెలిపారు. వైకల్య పింఛను పొందుతున్న సిబ్బంది సంఖ్య 89,598గా మంత్రి పేర్కొన్నారు.

**కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి**

లోక్‌సభలో కార్పొరేట్ చట్టాల (సవరణ) 2026 బిల్లును కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. సమగ్ర పరిశీలన కోసం ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపాలన్న తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లు పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం 2008, కంపెనీల చట్టం 2013లకు మరిన్ని సవరణలను కోరుతోంది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలను వివరించే ఫైనాన్స్ బిల్లు 2026ను కూడా పరిశీలన కోసం ఆర్థికమంత్రి ప్రవేశపెట్టనున్నారు. కాగా, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టడానిన కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 245-246ను ఉల్లంచి ఈ బిల్లులో ముఖ్యమైన శాసన విధులను మితిమీరి అప్పగించారు. కంపెనీల వర్గీకరణ, మినహాయింపులు, పాటించాల్సిన నిబంధనల నిర్ధారణ, కార్పొరేట్ సామాజిక బాధ్యతకు సంబంధించిన పరిమితి, ఆడిట్ బాధ్యతలు, జరిమానాల చట్రాలు వంటి కీలక విధానపరమైన అంశాలను తగిన శాసన మార్గదర్శకత్వం లేకుండా అనుబంధ శాసనలకు వదిలివేశారని మనీశ్ తివారీ విమర్శించారు.

## ప్రధాని మోడీ వంద శాతం
# అమెరికాతో రాజీపడ్డారు

(మొదటిపేజీ తరువాయి)

పీఎం మోడీ వ్యాఖ్యలపై మధ్యప్రదేశ్ వడోదరలో ఆదివాసీ అధికార్ సమావేశ్‌లో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ప్రధాని మోడీ వంద శాతం అమెరికాతో రాజీపడ్డారని, ఆయన మాట్లాడిన మొత్తం ప్రసంగంలో అమెరికా పేరు ప్రస్తావించకుండా జాగ్రత్త పడ్డారని మండిపడ్డారు. దీంతో మోడీ సర్కార్ తీరు అందరికీ అర్థమైందన్నారు. యూఎస్-ఇండియా ట్రేడ్ డీల్‌తో భారతీయ రైతులను దగా చేశారని ఆందోళనవ్యక్తం చేశారు. భారీ మొత్తంలో యూఎస్ వస్తువులు భారత్ మార్కెట్లోకి తరలివస్తున్నాయి. దీంతో భారత్ రైతుల ఉపాధి తీవ్రంగా దెబ్బతింటుందని ఆయన ఆరోపించారు. "నరేంద్ర మోదీ, బీజేపీ నాయకులు బిర్సా ముండా విగ్రహం ముందు చేతులు జోడిస్తారు, కానీ ఆయన ఏ ఆదర్శాల కోసం పోరాడి అమరులయ్యారో, అవే ఆదర్శాలపై దాడి చేస్తారు. బీజేపీ ఆదివాసుల నుండి భూమి, నీరు, అడవులను లాక్కున్నప్పుడు, అది కేవలం బిర్సా ముండాపై దాడి మాత్రమే కాదు, రాజ్యాంగంపై కూడా దాడి అవుతుంది." అని రాహుల్ గాంధీ అన్నారు.

# లేఖపై సమాధానం చెప్పలేని జగన్

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడితే, ఆస్తుల గురించి మాట్లాడింది వైసిపి నాయకులేనన్నారు. ఒకే అబద్ధాన్ని వంద సార్లు చెబితే అది నిజం అవుతుందని వైసిపి భ్రమ పడుతుందన్నారు. వివేకా హత్యను అవినాష్ రెడ్డి తప్పుదారి పట్టించారన్నారు. గుండెపోటు కట్టుకథ అవినాష్ సృష్టేనని, దానిని సునీత మీదకు నెట్టాలని చూశారన్నారు. వివేకా హత్య గురించి సమాధానం చెప్పే ధైర్యం వైసిపి నాయకులకు లేదన్నారు. చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారాల్సిన అవసరం తనకు లేదన్నారు. జగన్ విశ్వసనీయత కోల్పోయారని తెలిపారు. అంతకుముందు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మన్‌రేగా పరిరక్షణ యాత్ర గురించి పేర్కొన్నారు. ఈ యాత్రలో 25 పార్లమెంటు, 100 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేసినట్లు తెలిపారు. ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని వారు కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## ఎల్పీజీ నుంచి పీఎన్జీకి
# మారేలా యాక్షన్ ప్లాన్

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నప్పటికీ 60 వేల మంది వినియోగదారులు మాత్రమే కనెక్షన్లు పొందారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే దీనిని 100 శాతం వినియోగించుకునేలా చూడటంతో పాటు, జిల్లాకు కనీసం 10 వేలకు తగ్గకుండా నూతన కనెక్షన్లు ఇవ్వాలంటూ సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. శ్రీకాకుళం - - కాకినాడ పైప్ లైన్ పునరుద్ధరణపై కేంద్ర మంత్రికి లేఖ రాయాలని చెప్పారు. ఏపీ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్‌కు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని అధికారులనుఆదేశించారు. వచ్చే కేబినెట్ సమావేశానికి 'నేచురల్ గ్యాస్ పాలసీ ఫర్ ప్రమోషన్ ఇన్ కమర్షియల్ సెక్టార్' విధానాన్ని తీసుకురావాలని చెప్పారు. గ్యాస్ సంక్షోభం విద్యుత్ రంగానికి ఒక అవకాశమని, ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు వంటివి ప్రత్యామ్నాయ వనరుగా వినియోగించేలా చూడాలన్నారు. విద్యా సంస్థలకు, ఆస్పత్రులు, అంగన్వాడీలు, అన్న క్యాంటిన్లు, హోటళ్లకు ప్రాధాన్యతా క్రమంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరిగేలా చూడాలన్నారు. మరోవైపు గత ఐదు రోజులుగా గృహావసరాల కోసం రోజుకు సగటున 1.80 లక్షల సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. మరో 14,444 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెప్పారు. అటు అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో సంభవించిన పంట నష్టం ప్రాథమిక వివరాలపైనా ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. ఈ నెల 26వ తేదీ కల్లా పంట నష్టం అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వ్యవసాయంలో జీఎస్డీపీ 40 శాతం, ఉత్పాదన 71 శాతం పెరగడంతో పంటల నిర్వహణ, పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలన్నారు.

**ఏఐ సాయంతో తిరుమలలో పెరిగిన దర్శనాలు**

టెక్నాలజీ వినియోగించడంతో అన్నింటా మంచి ఫలితాలు వస్తున్నాయని... దీనికి తిరుమలలో పెరిగిన దర్శనాల సంఖ్యనే నిదర్శనమని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. ఏఐ సాయంతో తిరుమలలో క్యూలైన్లు, భక్తుల రద్దీ... నిర్వహణ వల్ల నిరీక్షణ సమయం తగ్గిందని, దీంతో 20 శాతం వరకు భక్తులు అదనంగా దర్శనాలు చేసుకునే అవకాశం లభించిందన్నారు. ఇప్పుడు కొండపై ప్రసాదం బావుంది, దర్శనం బావుంది, శ్రీవారి సేవకులు, భక్తుల్లో సంతృప్తి పెరిగిందని అన్నారు. అత్యాధునిక ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ద్వారా తిరుమల ప్రసాదాల్లో న్యూట్రిషనల్ విలువలు, పదార్థాల క్వాలిటీ చెక్ చేస్తున్నామని, దీంతో భవిష్యత్‌లో కల్తీకి ఆస్కారం ఉండదని సీఎం అన్నారు. ఇదే తరహాలో మిగిలిన శాఖలు మెరుగైన ప్రజా సేవలకు ఏఐ ఇంటిగ్రేషన్‌పై దృష్టి పెట్టాలన్నారు. ఐఓటీ పరికరాలు, సెన్సార్లు, సీసీ టీవీ లాంటి వివరాలతో త్వరితగతిన నిర్ణయాలు తీసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు.

డ్రోన్ల వినియోగం ద్వారా సాగు వ్యయం తగ్గించి, ఉత్పత్తి పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. పొరుగు రాష్ట్రాల్లో డ్రోన్ల వినియోగంపైనా అధ్యయనం జరపాలన్నారు. రాష్ట్రంలో బ్యాండ్ విడ్త్ పెంచేలా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ శాఖలు అవేర్, డేటా వినియోగం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించేలా చూడటం కీలకమన్నారు. ఈ సమావేశానికి మంత్రులు కొలుసు పార్థ సారథి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

# ఉద్యోగులకు రూ.1.20 కోట్ల బీమా

(మొదటిపేజీ తరువాయి)

సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని చెప్పారు. తాము ప్రవేశపెట్టిన పథకాలు భవిష్యత్‌లో ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా వాటిని అమలు చేసేలా పకడ్బందిగా రూపొందించామని సీఎం అన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనో ధైర్యం నింపేందుకే అసెంబ్లీ సమావేశాల సమయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టామని వివరించారు. ముందుగా సింగరేణిలో ని 41 వేలమందికి, విద్యుత్ శాఖలోని 51 వేల మంది ఉద్యోగులకు అమలు చేశామన్నారు. నేటి నుంచి రాష్ట్రంలోని 7.57 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ పథకం వర్తిస్తుందని సీఎం ప్రకటించారు. సీపెక్ సర్వే ప్రకారం గుర్తించిన రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య ఖర్చుల పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామన్నారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(ఎస్పీడీసీఎల్)లో అసిస్టెంట్ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ 2025 అక్టోబర్ 10న మరణించిన వరుస సురేష్, అలాగే మహబూబ్ నగర్ సర్కిల్ సివిల్ విభాగంలో ఆర్టిజన్‌గా పనిచేస్తూ 2025 ఏప్రిల్ 19న మరణించిన ముక్తార్ బేగ్ కుటుంబాలకు సీఎం ఈ సందర్భంగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డి.శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్, మహ్మద్ ఆజహరుద్దీన్, ఇందన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కొత్త ఆలోచనలతో రండి...
# పరిశ్రమలు పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి హెచ్‌డి.కుమార స్వామి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్‌ప్లాంట్ ప్రతినిధులతో కలిసి సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఈ శంకుస్థాపన స్టీల్ ప్లాంట్‌కు మాత్రమే కాదని... స్టీల్ సిటీ నిర్మాణం కోసమని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ మన రాష్ట్రానికి రావడం చాలా మంచి పరిణామమని, అనకాపల్లి, ఉత్తరాంధ్ర ప్రాంతంతోపాటు రాష్ట్రం ప్రగతి వైపు పరుగులు పెట్టడానికి ఈ స్టీల్‌ప్లాంట్ ఉపకరిస్తుందని అన్నారు. 20 నెలల్లోనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఈ స్టీల్ పరిశ్రమ ఏర్పాటును శంకుస్థాపన చేసుకున్నామని, ఈ భారీ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని వివరించారు. ఈ ప్రాజెక్టు రావడానికి కృషి చేసిన ఆదిత్య మిట్టల్, మంత్రి నారా లోకేష్‌ను అభినందిస్తున్నానన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు భూములిచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రెండు దశల్లో ఇక్కడ నిర్మితమయ్యే ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుందని, రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని వివరించారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సంస్థకు ప్రపంచ వ్యాప్తంగా చాలా మంచి పేరుందన్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతోపాటు రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు కూడా నిర్మాణం జరుగుతుందని, 2028 నాటికి ప్లాంట్‌లో మొదటి దశ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ రూపొందించారని తెలిపారు. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్ట్ ఫర్నేస్, డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ నిర్మాణం పూర్తి చేస్తారని వివరించారు. జాతీయ రహదారిని అనుసంధానిస్తూ నాలుగు వరసల రహదారి పూర్తి అవుతుందన్నారు. పైపులైన్ ద్వారా పరిశ్రమకు ముడిసరుకు సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే అనుమతులు ఇచ్చిందని తెలిపారు. ఉక్కు ఉత్పత్తి ఒక్కటే కాదు... ఆర్థిక లావాదేవీలతో విద్య, వైద్యం, ఉద్యోగాలతో ఈ ప్రాంత రూపురేఖలు మారతాయన్నారు. ఈ పరిశ్రమకు ఇంతవేగంగా భూసేకరణ, అనుమతులను ఒక్క మన రాష్ట్రంలోనే ఇచ్చామన్నారు. దేశంలో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. టూరిజం నుంచి డేటా సెంటర్ వరకు, ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి తయారీ రంగం వరకు అన్నింటికీ రాష్ట్రంలో మెండైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకునేందుకు సహకారం అందిస్తామని ప్రకటించారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి.కుమార స్వామి మాట్లాడుతూ ఈ పరిశ్రమ ఎపికి వచ్చి స్టీల్ ఎకోసిస్టమ్‌ను సాకారం చేసిందని తెలిపారు. జాతీయ ఉక్కు వినియోగ విధానాన్ని అనుసరించి దేశవ్యాప్తంగా ఉక్కు ఉత్పాదన పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయడం సంతోషదాయకమని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ స్టీల్ ప్రాజెక్టు సాకారం కావడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అనుసరించామని తెలిపారు. ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ మాట్లాడుతూ నక్కపల్లిలో ఏర్పాటు చేయబోతున్న పరిశ్రమలో ప్రపంచ స్థాయి భద్రతా ప్రమాణాలు ఉంటాయని హామీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, టిజి.భరత్, కె.అచ్చెన్నాయుడు, జి.సంధ్యారాణి, అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ పాల్గొన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి ముందు అదే ప్రాగంణంలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించిన వివరాలు, ఉక్కు రంగంలో ప్రగతి వంటి అంశాలపై ప్రదర్శించిన వీడియోలను తిలకించారు.

**సీపీఎం నేతల గృహ నిర్బంధం**

మిట్టల్ స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనకు సిఎం సహా పలువురు మంత్రులు వస్తున్న నేపథ్యంలో సిపిఎం నాయకులపై పోలీసులు నిర్బంధం ప్రయోగించారు. సిపిఎం నక్కపల్లి మండల కార్యదర్శి ఎం.రాజేష్‌ను ఆయన స్వగ్రామమైన ఎన్.నర్సాపురంలో, సిపిఎం నాయకులు ఎం.మహేష్‌బాబును రాజయ్యపేటలో గృహ నిర్బంధం చేశారు. ప్రభుత్వ, పోలీసు చర్యను సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు ఓ ప్రకటనలో ఖండించారు. నిర్వాసితులను కూటమి ప్రభుత్వం మోసగించిందని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు అన్నారు. ప్లాంట్ కోసం సర్వస్వం త్యాగం చేసిన నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుండా, వారి త్యాగాలను తక్కువ చేసి, సిఎం ధన్యవాదాలతో సరిపెట్టారని విమర్శించారు.

## ఏపీపై నమ్మకం
# ఉంచినందుకు ధన్యవాదాలు..

(మొదటిపేజీ తరువాయి)

రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో, లక్ష మందికి ఉపాధి కల్పించే ఈ ప్రాజెక్టును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా సంయుక్త భాగస్వామ్యంతో దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. దీని ద్వారా ఏటా 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభించడం అనేది ఈ ప్రాంత యువతకు గొప్ప వరం. ఆంధ్రప్రదేశ్‌పై, మా ఎన్డీయే ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ఇంత భారీ పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చినందుకు ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, సీఈఓ దిలీప్ ఉమెన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. పర్యావరణ శాఖ మంత్రి హోదాలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి ఎంత ముఖ్యమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. "ఆధునిక సాంకేతికతను ఉపయోగించి కర్బన ఉద్గారాలను (కార్బన్ ఫుట్‌ప్రింట్) పరిమితం చేసేలా ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నారని తెలుసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉంది. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్న సంస్థలను మేం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తాం" అని వివరించారు.

ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసరమైన అన్ని సహకారాలు అందిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, హోం మంత్రి అనిత, ఇతర మంత్రులు, ఎంపీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబును బుక్ చేసిన చిరంజీవి



**విజయవాడ -సూర్యవాస్తవం:** తెలంగాణలో గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో మెగాస్టార్ చిరంజీవిచేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన నోటి నుంచి వచ్చిన కొన్ని మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయి. అనవసరంగా ఆయన ఆ వ్యాఖ్యలు చేశారా? అని అనిపించేలా ఉన్నాయి. ఆయనకు ఎన్టీఆర్ జాతీయ అవార్డు ఇచ్చారు. అయితే చిరంజీవి నందమూరి తారక రామారావు గురించి ఒక్క ప్రస్తావన కూడా చేయలేదు. ఆయన పేరుతో అవార్డు తీసుకున్నందుకు ఒకటి రెండు మాటలు అయినా చెప్పి ఉండాల్సింది. కానీ ఎందుకో చిరంజీవి ఎన్టీఆర్ ప్రస్తావన తీసుకురాలేదు. సహజంగానే ఏదైనా అవార్డులు ఎవరి పేరు మీద అయినా తీసుకుంటే వారి గురించి ప్రస్తావించడం అనేది ముఖ్యం. కానీ ఎందుకో చిరంజీవి ఆ విషయంలో పొరపాటు చేసినట్టు కనిపించారు. అయితే వెంటనే దానిని సరిదిద్దుకున్నారు. ఎన్టీఆర్ అవార్డు తీసుకోవడం పై ట్వీట్ చేశారు. ఆయన పేరుతో అవార్డు తీసుకోవడం పై ఆనందం వ్యక్తం చేశారు.అయితే అదే వేదికపై పక్క రాష్ట్రం అని ఏపీని ఉద్దేశించి చిరంజీవి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆంధ్రప్రదేశ్ను పక్క రాష్ట్రం తో పోల్చడం ఏమిటని విమర్శలు వచ్చాయి. తెలంగాణ వేదికగా ఏపీ పక్క రాష్ట్రం కావచ్చు కానీ.. సాటి తెలుగు రాష్ట్రం. అందున సినిమా రంగానికి చెందిన వ్యక్తిగా ఆ మాట అనకూడదు. మరోవైపు కళారంగాన్ని ఆదరించడం, సినీ పరిశ్రమను ప్రోత్సహించడంలో పక్క రాష్ట్రం వెనుకంజలో ఉందని చిరంజీవి వ్యాఖ్యానించారు. అంటే నంది అవార్డులను ఇవ్వాలన్నది చిరంజీవి అభిమతం గా తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి..తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పక్కన ఉండగానే ఏపీ సీఎం చంద్రబాబు ప్రస్తావన తీసుకొచ్చారు చిరంజీవి. నంది అవార్డులను పునరుద్ధరించే విషయంలో చంద్రబాబు ఒక ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా చంద్రబాబు నంది అవార్డులను నిలిపివేశారన్న అభిప్రాయం వచ్చేలా చిరంజీవి వ్యాఖ్యలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఆయన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తి. ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకున్న పవన్ కళ్యాణ్ అభిప్రాయం తీసుకుంటూ వస్తుందనలో సందేహం లేదు. అందులోనూ సినీ పరిశ్రమకు సంబంధించిన పూర్తి వ్యవహారాలన్నీ పవన్ కళ్యాణ్ చూస్తారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా జనసేనకు చెందిన కందుల దుర్గేష్ ఉన్నారు. ఆ ఇద్దరికీ చెబితే ఇట్టే పని జరిగిపోతుంది. కానీ చిరంజీవి మాత్రం చంద్రబాబు ప్రస్తావన తీసుకురావడం విమర్శలకు తావిస్తోంది. అనవసరంగా చంద్రబాబును ఇందులో ఇన్వాల్వ్ చేయడం ఏమిటనేది ఒక ప్రశ్న. అయితే 2017లో మొత్తం నాలుగు సంవత్సరాలకు సంబంధించి అవార్డులను ప్రదానం చేశారు. కానీ ఆ సమయంలో సొంతవారికి అవార్డులు ఇచ్చుకున్నారు అన్న విమర్శలు వచ్చాయి. ఇదే సినీ పరిశ్రమకు చెందిన చాలామంది వ్యక్తులు విమర్శలు చేశారు.. అటు తరువాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నంది అవార్డులను పూర్తిగా ఇవ్వలేదు. కానీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు కనీసం నోరు తెరవలేదు. పోనీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఎవరు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలవలేదు. అటువంటప్పుడు నంది అవార్డుల విషయంలో చిరంజీవి ప్రత్యేకంగా ఇప్పుడు ఏపీ ప్రభుత్వాన్ని చిన్నచూపు చూసి మాట్లాడడం ఏమిటనేది ప్రశ్న.రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం విషయంలో సినీ పరిశ్రమ ఒకలా ఉంటుంది. ఏపీ ప్రభుత్వం విషయంలో మరోలా వ్యవహరిస్తోంది. ఎందుకంటే తెలంగాణలో సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తుల ఆస్తులు, పెట్టుబడులు ఎక్కువగా ఉన్నాయి. అందుకే వారి ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం విషయంలో భయము ఉంటుంది. కానీ ఏపీ మాత్రం కేవలం ప్రేక్షక వర్గానితోపాటు వీక్షక వర్గానికి మాత్రమే పరిమితం అయింది. కేవలం ఆదాయం ఇస్తుందే తప్ప సినీ పరిశ్రమ పెద్దలకు ఇక్కడ ఆస్తులు లేవు. అందుకే ఏపీ ప్రభుత్వం పై నోరు మెదిపే సినీ పరిశ్రమ వ్యక్తులు.. తెలంగాణ ప్రభుత్వం పై మాత్రం చాలా జాగ్రత్తగా మాట్లాడుతారు. అయితే చిరంజీవి చివరిగా ఒక మాట చెప్పారు. సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తేనే జీడీపీ పెరుగుతుందనేది చిరంజీవి వాదన. కానీ ఒక చిన్న పరిశ్రమ ఏడాది లావాదేవీలకు కూడా చిత్ర పరిశ్రమ సాటి రాదు అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలి. వేలాదిమందికి ఉపాధినిస్తుంది ఓకే. సంప్రదాయ సాంస్కృతిక రంగం సినిమా. అంతవరకు ఓకే కానీ.. రాష్ట్ర అభివృద్ధిలో కీలకం అన్న విషయం మాత్రం ఉత్తమాటే. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో చిత్ర పరిశ్రమ ఒక్కటే. నంది అవార్డుల పేరిట ఉన్న దానిని మార్చి గద్దర్ పేరిట ఇస్తున్నారు. ఇప్పుడు మళ్లీ ఏపీ ప్రభుత్వం ఇస్తే ఆ అవార్డులకు పెద్దగా ప్రాధాన్యం ఉండదు. బహుశా ఏపీ ప్రభుత్వం ఆ ఆలోచనతోనే నంది అవార్డులను పునరుద్ధరించలేదు. కానీ చిరంజీవి వేదికపై యధాలపంగా మాట్లాడిన వ్యాఖ్యలు ఇంతటి దుమారానికి దారి తీయడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.

# మత్స్యకారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

- నెల్లూరు కలెక్టరేట్‌లో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం
- మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ
- ఆతీర ప్రాంతాల్లో భద్రత, జీవనోపాధి అభివృద్ధిపై విస్తృత చర్చ



**నాయుడుపేట- సూర్యవాస్తవం:** మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి నెల్లూరు కలెక్టరేట్‌లో సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మత్స్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అందాల్సిన సంక్షేమ పథకాల అమలు పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కూడా సమావేశానికి హాజరై మత్స్యకారుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా తీర ప్రాంత గ్రామాల్లో నివసిస్తున్న మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదలపై చర్చ జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడైన మత్స్యకారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే జువ్వలదిన్నే తదితర తీర ప్రాంతాల్లో మత్స్యకారులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలు, చేపల వేట సమయంలో భద్రతా సమస్యలు, సముద్రంలో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ మత్స్యకారులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా



చర్యలు చేపడుతోందన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను కోరారు. తీర ప్రాంతాల్లో మత్స్యకారుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు వారి హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో మత్స్య శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన ఉరవకొండ వైసీపీ ఇన్‌చార్జి వై.విశ్వేశ్వర్ రెడ్డి



**ఉరవకొండ - సూర్య వాస్తవం :** అకాల వర్షాలు, ఈదురుగాలుల వల్ల పంట నష్టం పరిహారం చెల్లింపు మరియు కనీస మద్దతు ధరపై వినతిపత్రం జిల్లా కలెక్టర్ కి వైసీపీ ఇంచార్జ్ వై విశ్వేశ్వరరెడ్డి అందచేసాడు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గ పరిధిలో గత నాలుగు రోజులు క్రితం కురిసిన అకాల వర్షాలు, ఈదురుగాలుల అకాల కారణంగా బెలుగుప్ప, కూడేరు మండలాల్లో అరటి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ప్రకృతి విపత్తు కారణంగా రైతులకు కోట్ల రూపాయల మేర ఆర్థిక నష్టం సంభవించింది. అయితే, పంట నష్టం అంచనా వేయడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారు. క్షేత్రస్థాయిలో పర్యటించకుండా, వాస్తవ నష్టాన్ని తక్కువగా చూపుతూ అంచనా వేసినట్లు గమనించడమైంది. ప్రస్తుత సమాచారం ప్రకారం సుమారు 400 ఎకరాల్లో మొక్కజొన్న పంట 200 ఎకరాల్లో అరటి పంట దెబ్బతిన్నాయి. మేము, మా బృందం బెలుగుప్ప మండలంలోని అంకంపల్లి, దుద్దేకుంట, గంగవరం మరియు కూడేరు మండలంలోని ముద్దాలపురం గ్రామాలను స్వయంగా పర్యటించి, పంటలను పరిశీలించి రైతులతో స్వయంగా మాట్లాడి నష్టం వివరాలను సేకరించాము. మా పరిశీలనలో సుమారు రూ. 5 కోట్లకు పైగా నష్టం జరిగినట్లు తెలిసింది. కావున, దయచేసి ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణనలోకి తీసుకుని, నిజమైన పంట నష్టాన్ని పునఃసమీక్షించి రైతులకు తగిన పరిహారం అందించాలని వినమ్రంగా కలెక్టర్ ని కోరుతున్నాము. అదేవిధంగా, ఈ పంటలు చివరి దశలో ఉండి దెబ్బతిన్నందున, వాటిని కనీస మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నాము.

**ప్రభుత్వం తక్షణమే చేపట్టవలసిన డిమాండ్లు:**

-వరుసగా రెండేళ్లు ధరలు లేక ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన అరటి రైతులకు వచ్చే సీజన్ పంట పెట్టుకోవడానికి పెట్టుబడి సహాయం హెక్టార్ కి 50 వేల రూపాయలు అందించాలి.

-ధరలు లేక అదేవిధంగా తీవ్రంగా నష్టపోయిన హార్టికల్చర్ రైతులను ఎన్యుమరేషన్ సందర్భంగా ఉదారంగా వ్యవహరించాలి. నిబంధనలను సడలించి ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలి. 33 శాతం నష్టపోయి ఉండాలనే నిబంధనను పూర్తిగా పక్కన పెట్టాలి.

-యుద్ధం నెపంతో గిట్టుబాటు ధర అందించే విషయాన్ని పక్కన పెట్టి రైతులను గాలికి వదిలేయకుండా ఇది ఒక సంక్షోభంగా భావించి పంట నష్టపోయిన రైతులకు సంబంధించిన అధికారులు, రైతు సంఘాల ప్రతినిధుల ద్వారా అరటి పంటను కొనసాగించేలా వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-అరటి పండ్లను ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు పిల్లల పౌష్టికాహారానికి, మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వ హాస్టళ్ళకు తక్షణమే కొనుగోలు చేసే కేంద్రాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. లేకపోతే జిల్లా వ్యాప్తంగా ధర్నా ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఉరవకొండ వైసీపీ ఇంచార్జ్ వై విశ్వేశ్వరరెడ్డి ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు మచ్చన్న, రుద్రానంద యాదవ్, రాకెట్ల అశోక్, కూడేరు రామచంద్రారెడ్డి, నారాయణరెడ్డి, మంజునాథ్ రెడ్డి, దుద్దెకుంట హనుమంతరాయుడు, అదెప్ప, కాలవపల్లి వెంకటేశు కడవలకుంట్ల సురేష్, నాగరాజు, పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



**వేంపల్లె - సూర్య వాస్తవం :** సోమవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ సర్దార్ భగత్ సింగ్, షహీద్ రాజ్ గురు, షహీద్ సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ పై ముగ్గురు అసలైన స్వాతంత్ర సమరయోధులు, దేశభక్తులు, విప్లవ వీరులు అని కొనియాడారు. దేహం కంటే దేశం గొప్ప అని నమ్మి దేశమాత కోసం ప్రాణాలర్పించిన అసలైన దేశభక్తులు అన్నారు.జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ అంటూ విదేశీయుల దాస్య శృంఖలాల నుంచి భారతమాత విముక్తి కోసం పై ముగ్గురు 1931 మార్చి 23న లాహోర్ సెంట్రల్ జైల్లో ఉరికంభం ఎక్కి అమరులయ్యారన్నారు. పై ముగ్గురి జీవిత చరిత్ర, త్యాగనిరతి, దేశభక్తి నేటి యువతరానికి స్ఫూర్తినివ్వాలని తులసి రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గపు ఇంచార్జ్ ధ్రువకుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,బద్రీనాథ్, వేమయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

**గుత్తిలో...** గుత్తి పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో మండ్రో సత్రం దగ్గర వున్నా సర్దార్ భగత్ సింగ్ 96వ వర్ధంతి సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ



సర్దార్ భగత్ సింగ్ 1907 జ న్మించారు స్వాతంత్ర ఉద్యమంలో నిరంతరం పోరాటం కొనసాగిస్తూ బ్రి టిష్ పార్లమెంటుపై బాంబులు వే యడంతో ఆ కేసు విషయంలో అరె స్టు చేసి 19 31 మార్చి 23న ఓరి తీ యడం జరిగింది.నేటికీ మరణించి 9 6 సంవత్సరాల అయినది ఆయన ఆశయాలు ముందుకు తీసుకుపో యే కార్యక్రమంలో గుత్తి సిపిఐ మం డల కార్యదర్శి జి రామదాసు.ఎ మ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెం ట్ ప్రసాద్.సిపిఐ పట్టణ సహాయ కా ర్యదర్శి నజీర్.సిపిఐ మండల సహ య కార్యదర్శులు నరసింహయ్య, వెంకట్ రాముడు.సీనియర్ నాయ కులు షఫీ.కెవిపిఎస్ మండల నా యకులు మల్లికార్జున.మాల మహా నాడు నాయకులు బండల రామాం జనేయులు.తదితరులు కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

**ఉరవకొండలో...** ఉరవకొండ పట్టణంలో సోమవారం అఖిల భారత విద్యార్థి సంఘం మరియు ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్, ఉరవకొండ నియోజకవర్గ అఖిల భారత విద్యార్థి సంఘం అధ్యక్షుడు మంజు మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది విద్యార్థులు, యువకులు తమ ప్రాణాలను అర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌యూ నియోజకవర్గ అధ్యక్షుడు తులసి, ఏఐఎస్ఏ నాయకులు చరణ్, శివ, వంశీ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

**- శాంతిపురం పోలీసుల హెచ్చరిక**
**- హెల్మెట్ ధరించడంపై అవగాహన**



**శాంతిపురం - సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, శాంతిపురం మండలంలోని ద్విచక్ర వాహన దారులందరూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని ఆదేశించారు. మండల పరిధిలో సోమవారం వివిధ ప్రాంతాలలో రాళ్లబూదుగూరు ఎస్ఐ ఐ.నరేష్ పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది హెల్మెట్ ధారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో వివరిస్తూ, ప్రమాదాల సమయంలో తలకు గాయాలు కాకుండా ప్రమాదాన్ని తగ్గించి ప్రాణాలను కాపాడటంలో హెల్మెట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. ఇందులో భాగంగా కుప్పం - పలమనేర్ జాతీయ రహదారిపై, ముఖ్య కూడళ్లలో ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రదేశాలలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి కౌన్సెలింగ్ చేసి ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రైడర్తో(వాహనం నడిపే వ్యక్తి) పాటు పిలియన్ రైడర్(వాహనం వెనకాల కూర్చున్న వ్యక్తి) కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని పేర్కొంటూ, రహదారులపై క్రమశిక్షణ పాటించేందుకు పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు. ఇలాంటి ప్రత్యేక తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సిహెచ్‌సీలో చలివేంద్రం ఏర్పాటు




**పామిడి - సూర్య వాస్తవం :** పామిడి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిహెచ్‌సీలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకర్ నాయక్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు రోకియా బేగం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ -లయన్స్ క్లబ్ సభ్యులు ప్రజల దాహార్తిని తీర్చేందుకు మినరల్ వాటర్‌తో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. కొత్త కుండలలో మంచి నీటి వలన నీరు చల్లగా ఉండి ఆరోగ్యం చేకూరుతుందన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్. డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఢ. ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి జిల్లా చైర్పర్సన్ డాక్టర్ మురళీకృష్ణ వడదెబ్బ రాకుండా ముందు జాగ్రత్త చర్యలు నివారణ చర్యలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్. ప్రధాన కార్యదర్శి పత్రా శ్రీనివాసులు కోశాధికారి డి షేక్షావలి జిల్లా చైర్ పర్సన్స్ పీసే జయరాం రావు డాక్టర్ మురళీకృష్ణ. డాక్టర్ శాంతి ప్రియ, ఉప కార్యదర్శి ముండే షేక్షావలి డైరెక్టర్స్. పత్రా నరేష్. పురుషోత్తం మధు గౌడ్ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం

**- కురుకుంద వెంకటరమణ జ్ఞాపకార్థం**



**డోన్ - సూర్య వాస్తవం :** డోన్ పట్టణానికి చెందిన ప్రముఖులు, సేవా సహృదయులు కురుకుందు వెంకటరమణయ్య జ్ఞాప కార్థం వారి కుటుంబ సభ్యులు స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయించి వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చిన వందలాది మంది ప్రజలకు ఆహారం వడ్డించి వారి ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా దాతలు కురుకుందు హరి, వల్లభాయ్ పటేల్ మాట్లాడుతూ మా పెద్దల జ్ఞాపకార్థం డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం చేయడం, ఇంత మంది ఆకలి తీర్చడం మాకు సంతోషంగా ఉందని, కార్యక్రమంని చక్కగా నిర్వహించిన స్ఫూర్తి సభ్యులను అభినందించారు. స్ఫూర్తి సభ్యులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు కురుకుందు హరి, కురుకుందు రవి, వల్లభాయ్ పటేల్, స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, భాస్కర్, మౌలాలి, మహమ్మద్, శివయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

**- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మండలం ఆబ్బెదొడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతన్న మీ కోసం అన్నదాత సుఖీభవ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గుత్తి మండలం ఆబ్బెదొడ్డి గ్రామంలో కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు విడుదల చేసిన సందర్భంగా రైతన్న మీకోసం కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయరాం ఆబ్బెదొడ్డి గ్రామంలో ఇంటింటికి తిరిగి అన్న దాత సుఖీభవ మూడో విడత నిధు లు అందాయో లేదా అని రైతన్నల ను అడిగి తెలుసుకుని కరపత్రాలు పంపిణి చేశారు. ఈ సం దర్భంగా అక్కడే నిర్వహించిన రైత న్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రైతులకు అండగా ని లిచే పార్టీ ఏదైనా ఉందంటే అది కేవ లం కూటమి ప్రభుత్వం మాత్రమే అ ని రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుం టుంది అని నమ్మే వ్యక్తి మన ము ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఈ సందర్భంగా తెలిపారు. సూపర్ సిక్స్‌లో ఇచ్చిన హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద సంవత్సరానికి 2000 0 రూపాయలు ఇచ్చి ఆదుకుంటా మని చెప్పిన విధంగానే ఈ ఏడాదికి మూడు విడుదలగా 20 వేల రూపా యలు ఇచ్చి ఆదుకున్న నాయకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు మరియు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అని తెలిపారు అదేవిధంగా రైతులందరూ మీకు ఏ విధమైన భూ సమస్యలు ఉన్న ఎ మ్మార్వో తో చర్చించి సమస్యలు ప రిష్కరించుకోవాలని అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని కూడా అనుసరించి మీ ఆరోగ్యాన్ని బాగా చూసుకోవాల ని ప్రకృతి వ్యవసాయం ద్వారా పం డించిన పంటలు తిని మీ ఆరోగ్యా న్ని మీరే కాపాడుకోవాలని ఈ సం దర్భంగా రైతన్నలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తమ గ్రామానికి కా వాల్సిన రోడ్లు డ్రైనేజీలు మరియు ఇతర సమస్యలను ఎమ్మెల్యేకి వివరించగా వాటన్నింటిని త్వరలోనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుత్తి మండలం, పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు, ఆబ్బెదొడ్డి గ్రామ రైతన్నలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిలిండర్ల సీజ్ వెనుక అసలు 'ఆంతర్యం' ఏమిటి?

**- మీడియా ప్రశ్నలకు సమాధానం దాటవేస్తున్న అధికారులు**



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని వాణిజ్య,వ్యాపార సముదాయాలపై రెవెన్యూ అధికారులు నిర్వహించిన తనిఖీలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పేరుకు దాడులు అని చెప్పినప్పటికీ, క్షేత్రస్థాయిలో జరిగిన తీరు చూస్తుంటే ఇవి కేవలం కంటితుడుపు చర్యలేనన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలోని ప్రధాన హోటళ్లు, వ్యాపార సంస్థల్లో భారీగా అక్రమ సిలిండర్లు వాడుతున్నట్లు సమాచారం ఉన్నప్పటికీ,అధికారులు వచ్చే సమయానికే చాలా షాపులు మూతపడటం పలు అనుమానాలకు తావిస్తోంది. సుమారు 200కు పైగా సిలిండర్లు వాడకంలో ఉన్నాయని తెలుస్తున్నా, కేవలం కొన్నింటిని మాత్రమే సీజ్ చేసి చేతులు దులుపుకోవడం వెనుక ఉన్న 'ఆంతర్యం' ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల రాక గురించి ముందే సమాచారం అందడం వల్లే వ్యాపారులు జాగ్రత్త పడ్డారా?అనే ప్రశ్నలు



తలెత్తుతున్నాయి. హోటళ్లలో పట్టుబడిన సిలిండర్లు పులివెందులలోని ఏ గ్యాస్ ఏజెన్సీకి చెందినవని విలేకరులు ప్రశ్నించగా, సమాధానం చెప్పేందుకు రెవెన్యూ అధికారులు నిరాకరించడం గమనార్హం. వివరాలు వెల్లడించకుండా ఫోన్లు కట్ చేయడం,దాటవేత ధోరణి ప్రదర్శించడం వెనుక ఏజెన్సీ యజమానులతో ఉన్న సత్సంబంధాలే కారణమా? అన్న అనుమానాలు బలపడుతున్నాయి. సామాన్య ప్రజలు గ్యాస్ కోసం ఓటీపీల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతుంటే, కమర్షియల్ వినియోగం పేరుతో అక్రమ దందా యధేచ్ఛగా సాగుతోంది.

ఎక్కువ రుసుము ఎవరు చెల్లిస్తే వారికే ఇస్తాం మాకు అందాల్సింది మాకు అందుతోంది అనే రీతిలో కొందరు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తెలిసీ తెలియనట్లు నటిస్తున్న అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి,ఈ తూతూ మంత్రపు దాడులపై విచారణ జరిపి,అక్రమ గ్యాస్ నిల్వలపై కఠిన చర్యలు తీసుకోవాలని పులివెందుల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## టీడీపీ కార్యాలయంలో ప్రజాదర్బార్‌లో మారెడ్డి లతా రెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆమె ఆధ్వర్యంలో 'ప్రజా దర్బార్' కార్యక్రమం నిర్వహించబడింది. మహిళల సమస్యలే ప్రాధాన్యంగా ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. తమ గ్రామాలు మరియు వ్యక్తిగత సమస్యలపై మహిళలు సమర్పించిన అర్జీలను లతా రెడ్డి స్వయంగా స్వీకరించారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో ఎదురవుతున్న తాగునీటి ఎద్దడిని మహిళలు ఆమె దృష్టికి తెచ్చారు. పెండింగ్‌లో ఉన్న పింఛన్లు, స్థానిక పౌర సమస్యల పరిష్కారం కోసం అర్జీలు అందజేశారు. మహిళా భద్రత ఉపాధి అవకాశాల గురించి చర్చించారు. లతా రెడ్డి అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి, వారి బాధలను ఓపికగా విన్న లతా రెడ్డి అక్కడికక్కడే సానుకూలంగా స్పందించారు. "ప్రతి సమస్యను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సత్వర పరిష్కారం లభించేలా చూస్తాను.ప్రజలకు అండగా ఉండటమే మా బాధ్యత" అని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, జనసేన, బిజెపి నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యాన్ని పట్టుకున్న ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్





**పులివెందుల - సూర్య వాస్తవం :** పేదల అందాల్సిన రేషన్ బియ్యాన్ని కొంతమంది అక్రమార్కులు కదిరికి తరలిస్తుండగా ఈ విషయాన్ని తెలుసుకున్న ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ సుధీర్ కదిరిరోడ్డుకు వెళ్లి ఆటోలో వెళ్తున్న 11 మూటలు రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసి గోడౌన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు కదిరికి తరలిస్తుండగా సమాచారం రావడంతో ఆటోను పట్టుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ఆటోలో ఆరు క్వింటాల బియ్యం (11 మూటలు) ఉన్నట్లు ఆయన తెలిపారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని ఎవరైనా సరే బయటి ప్రాంతాలకు తరలిస్తూ ఉంటే వెంటనే మాకు సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అలాంటి వారిపై కేసు నమోదు చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ బియ్యాన్ని పంచనామా నిమిత్తం గోదాంకు తరలించినట్టు ఆయన తెలిపారు.

# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదన పల్లి కేంద్రంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ శివ్ నారా యణశర్మ, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కెఆర్ఆర్సి డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ఏడి సర్వే భరత్ కుమార్, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్క రించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయా ల న్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెం డింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్క రించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

డివిజన్, నియోజ కవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించినమండలాలను, గ్రామాలను పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు క్రమశిక్షణతో పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 332అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.



**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

మదనపల్లి మున్సిపల్ పరిధిలోని, చుక్కల తాండకు చెందిన బి.మునస్వామినాయక్ గత ఆరు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన తన భార్య బాణావతి సామలమ్మకు కాళ్లు, చేతులు పనిచేయడం లేదని,తాను సుగాలి ఎస్టీ కుటుంబానికి చెందిన తాను కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నానని, ఇప్పటికే అనేక వైద్య చికిత్సలు చేయించినా ప్రయోజనం లేకపోయిందని,భార్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.

మదనపల్లి మండలం నక్కలదిన్నె తాండాకు చెందిన బాణావత్ మునుస్వామి నాయక్ తమ కుటుంబం గత 100 సంవత్సరాలుగా సర్వేనెంబర్ 396 ఏ లో 18 సెంట్ల భూమిలో వేరుశనగ పంట సాగు చేస్తు జీవనం కొనసాగిస్తున్నామని, తాము రెవెన్యూ కార్యాలయాలకు పలుమార్లు తిరిగినా ప్రయోజనం లేకపోయిందని ఈ విషయాన్ని పరిశీలించి వెంటనే పట్టా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం పిచ్చాలివారిపల్లికి చెందిన గుమ్మిడి సుబ్బమ్మ,తన భర్త వెంకటరమణ రెడ్డి 11 సంవత్సరాల క్రితం మరణించడం జరిగిందని, తనకు ఎలాంటి ఆదాయం లేదని, జీవనం కష్టంగా మారిందని, పలుమార్లు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఈ విషయాన్ని తమరు పరిశీలించి వితంతు పింఛన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ను కోరారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ గారికి వివిధ రకాల అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిట్ట మల్లేశ్వరునికి విశేష పూజలు



**పులివెందుల –సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణంలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఎండొ మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రశిక్షిణ అభియాన్





**ప్యాపిలి – సూర్య వాస్తవం :** పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ ప్రశిక్షిణ కార్యక్రమం ప్యాపిలి మండలంలో మండల అధ్యక్షులు కే.బి.దామోదర్ నాయుడు పర్యవేక్షణలో నిర్వహించారు. పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమంను ప్రశిక్షణవక్త జిల్లా కన్వీనర్ నిమ్మకాయల సుధాకర్, మండల అధ్యక్షులు కే.బి.దామోదర్ నాయుడు, ప్రశిక్షణ వక్తకులు రవికుమార్, గోపాలకృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకట రమణ మరియు బీజేపీ యువమోర్చ నాయకులు కొట్టె మల్లికార్జున విజయభాస్కర్, అరుణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ప్రశిక్షణలో భాగంగా హాజరైన బిజెపి నాయకులకు,కార్యకర్తలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను గోపాల కృష్ణ మూర్తి,, బిజెపి చరిత్ర ఆవిర్భావం గురించి రవికుమార్,కార్య విస్తరణ,పోలింగ్ బూత్ మేనేజ్మెంట్ అంశాలపై ప్రశిక్షణ జిల్లా కో కన్వీనర్ నిమ్మకాయల సుధాకర్ మరియు సోషల్ మీడియా గురించి బిజెపి యువ మోర్చ నాయకులు కొట్టె మల్లికార్జున, సరల్ ఆప్ ఐటీ అంశాలపై జిల్లా ఐటీ కన్వీనర్ వీరేశ్ బిజెపి కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి మండల నాయకులు కేసి మద్దిలేటి, శివకేశవులు, గణేష్, ఆర్మీ రామయ్య, లక్ష్మీనారాయణ, శివ, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఎఫ్ఎస్ ఇంజనీరింగ్ వర్క్ షాప్ ప్రారంభించిన శుభవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి – సూర్య వాస్తవం:** రాయచోటి పట్టణం చిత్తూరు రోడ్డు వైపు నూతనంగా ఏర్పాటు చేసిన ఏ.ఎఫ్.ఎస్ ఇంజనీరింగ్ వర్క్ షాప్ను సోమవారం రాజంపేట పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి టిడిపి మైనార్టీ శ్రేణులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. వర్క్ షాప్ యజమాని జాబీర్ ఆహ్వానం మేరకు విచ్చేసిన సుగవాసి ప్రసాద్ బాబుకు షాపు ప్రారంభానికి ముందే స్థానిక నాయకులు, కార్యకర్తలు యాజమాన్యం ఘన స్వాగతం పలికి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ యువత ఇటువంటి స్వయం ఉపాధి రంగాల్లో రాణించడం అభినందనీయమన్నారు. అత్యాధునిక సాంకేతికతతో నాణ్యమైన సేవలను అందిస్తూ, ఈ సంస్థ ప్రజల ఆదరా భిమానాలు పొంది దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు ఇర్షాద్ ఖాన్, మహబూబ్ బాషా (చైనిస్) న్యూ చార్మినార్ ఫారుక్, రిటైర్డ్ ఎఇ. పీరా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, ఆర్డీవో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

- గుడిసెలు కూల్చి వేయడంతో నష్టపోయిన వారికి ఇంటి పట్టాలిచ్చి న్యాయం చేయాలి
- సీపీఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్ డిమాండ్
- సీపీఎం ఆధ్వర్యంలో గుడిసె వాసులు ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన




**డోన్ –సూర్య వాస్తవం :** పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలు వేసుకున్న గుడిసెలను తెల్లవారుజాము రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, జెసిబిలతో కూల్చివేయడం చాలా దుర్మార్గమని గుడిసెలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఆందోళన చేసిన సందర్భంగా ఎమ్మెల్యే, ఆర్డీవో అర్హులైన లబ్ధిదారులకు ఎక్కడ మీరు గుడిసెలు వేసుకొని నష్టపోయినరో అక్కడే ఇంటి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని కావున మీరే చెప్పిన విధంగానే మేము నిజమైన లబ్ధిదారులం మాకు ఇచ్చిన మాట ప్రకారం ఇంటి పట్టాలు పంపిణీ చేసి మాట నిలబెట్టుకోవాలని సిపిఎం పార్టీ పట్టణ మండల కార్యదర్శి నక్కి శ్రీకాంత్ రామాంజనేయులు, చిన్న రహిమాన్, మాణిక్యం శెట్టి, షేమిమ్ బేగం, నక్కి హరి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకుని నష్టపోయిన గుడిసె వాసులు స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పట్టణ, మండల కార్యదర్శి నక్కి శ్రీకాంత్, రామాంజనేయులు, మాణిక్యం శెట్టి,చిన్న రహిమాన్, షేమిమ్ బేగం,నక్కి హరి మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో అనేకమంది నిరుపేదలు సొంత ఇల్లు లేక ఉన్న ఇండ్లకు అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఎన్నో ప్రభుత్వాలు మారిన పేద ప్రజల సొంత ఇంటి కల నేటికీ నెరవేరకపోవడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు అధికారంలో లేనప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడుతూ పేద ప్రజలను మోసం చేస్తున్నాయని వారన్నారు పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులకు కానీ ప్రజా ప్రతినిధులు కానీ చేతులు రావడం లేదు కానీ వందల ఎకరాల ప్రభుత్వానికి భూములను రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారు ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇంటి నిర్మాణానికి పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు పట్టణంలో ప్రభుత్వానికి చెందిన 503 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని 3.00ఎకరాల భూమిలో పట్టణంలోని శ్రీరామనగర్, వైయస్సార్ నగర్, కొండపేట, చిగురు మానిపేట, పాతపేట కాలనీలకు చెందిన ఇండ్లు లేని నిరుపేదల 100 పేద కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే దొంగల్లాగా వచ్చి పేద ప్రజల గుడిసెలు కూల్చి వేయడం ఏమిటని వారు ప్రశ్నించారు అర్హులైన వారి గుడిసెల స్థలాలకు ఇంటి పట్టాలు ఇచ్చి ,పక్కా గృహాలు మంజూరు చేసి వారికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే ,ఆర్డీవో, చెప్పిన మాట నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోవడంతో ఒక్కసారిగా ఆందోళనకారులు ఆర్డిఓ కార్యాలయంలోకి చొచ్చుకు వెళ్లి బేటాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేయడం జరిగింది ఆర్డీవో ఫోన్లో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులతో మాట్లాడి తప్పకుండా మీకు ఇంటి పట్టాలి ఇచ్చి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన నిర్వహించడం జరిగింది . ఇప్పటికైనా ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉండి ఇంటి పట్టాలు పంపిణీ చేయని యెడల భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సి స్టు) సీపీయం పార్టీ ఆధ్వర్యంలో గుడిసేవాసులతో కలిసి మరిన్ని దశలవారీగా పోరాటాలు నిర్వహింస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిరినా, బీబీ, భూ లక్ష్మీ, సూర్య పద్మమ్మ, మాధవిలతో పాటు గుడిసెవాసులు పాల్గొన్నారు.

# మాదిగల చైతన్య సదస్సు కరపత్రాలు విడుదల



**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి ఆర్‌బి గెస్ట్ హౌస్‌లో ఈ నెల 30వ తా రీకున అనంతపురం గిరిజన భవన్లో ఏపీ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో జరుగు మాదిగల చైతన్య సదస్సు కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల న్యాయ విచారణ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా ఏర్పాటు చేయాలి.

ఎస్సీ, ఎస్టీపైన దాడులు అధికమైనవి వీటి పైన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని దాడులు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా రిమాండ్ కు పంపే విధంగా ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి రాందాసు, ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు రజాపురం రామాంజి, శివరామ్, అంజి, లాలు, కరీడికొండ శివ, ఓబులేసు, రమణ, బండల రామాంజినేయులు, సలీం, సీపీఐ వెంకట రాముడు, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంలో రైతులకు పెద్దపీట

- వైసీపీ కూటమిపై తప్పుడు ప్రచారాలు చేసిన అభివృద్ధిని అడ్డుకోలేరు
- లిఖిత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్
- జుంజురాంపల్లి సభలో ఎమ్మెల్యే కాలవ




**రాయదుర్గం - సూర్య వాస్తవం:** తన అద్భుత మేధో సంపత్తితో భారతదేశానికి లిఖిత రాజ్యాంగాన్ని అందించిన మహనీయులు బిఆర్ అంబేద్కర్ సేవలు మరువలేమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కొని యాడారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని జుంజు రాంపల్లి గ్రామంలో సోమవారం ఆయన బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బిఆర్ అంబేద్కర్ చిన్నతనం నుండే జీవితంలో అనేక ఒడిదో దుకులను ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొన్నారన్నారు. ఆనాటి సామాజిక పరిస్థితులు ఆయనను ఎంతగా అగౌరవపరిచిన, అవహేళన చేసిన, ఆటంకాలు సృష్టించినా అన్నింటిని భరిస్తూ ముందుకు సాగారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా... చదువును కొనసాగిస్తూ అమితమైన జ్ఞాన సముపార్జనతో భారతదేశానికి లిఖిత రాజ్యాంగాన్ని అందించే కమిటీకి ఛైర్మన్‌గా ఎంపికయ్యారన్నారు. ఆనాడు ఆయన ఆధ్వర్యంలో రూపొందించబడ్డ రాజ్యాంగాన్నే నేటికీ మనం ఆచరిస్తున్నామన్నారు. అంతటి మేధస్సును సొంతం చేసుకున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమన్నారు. మహోన్నత విలువలు, జ్ఞానంతో దేశానికి, సమాజానికి నైతిక విలువలు అందించిన మహనీయుల త్యాగాలు మరవలేమన్నారు.

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతన్న సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జుంజురాంపల్లిలో సోమవారం "రైతన్న మీకోసం" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా... రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.



ఆర్థిక ఇబ్బందుల్లో రాష్ట్రం సతమతమవుతున్న పరిస్థితుల్లో చంద్రబాబు లాంటి మహా నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండటం మన అందరి అదృష్టమన్నారు. రైతన్నకు "అన్నదాత సుఖీభవ బిపిఎం కిసాన్ పథకం" ద్వారా పంట పెట్టుబడి రాయితీ కింద ఏడాదికి రూ.20వేల ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. పంట పెట్టుబడి సమయంలో రైతులకు ఎంతగానో ఈ మొత్తం ఉపయోగ పడిందన్నారు. అంతేకాకుండా ఎరువులు, నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై అందజేయడం జరుగుతోందన్నారు. విత్తనం నుండి పంట దిగుబడుల మార్కెటింగ్ వరకు అన్ని దశల్లోనూ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. బహిరంగ మార్కెట్లో గిట్టుబాటు ధర లేనప్పుడు ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించి దిగుబడులను కొంటుందన్నారు. తద్వారా బహిరంగ మార్కెట్లో ధరలు పెరగడానికి దోహద పడుతోందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు మరే రాష్ట్రంలోనూ అమలు కావడం లేదన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగలాంటి అన్ని రకాల సామాజిక పెన్షన్లను భారీగా పెంచామని గుర్తు చేశారు. అలాగే ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి ఉచితంగా మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. పేద కుటుంబాల్లో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15వేల చొప్పున ఆర్థిక సాయం అందించడం జరుగుతోందన్నారు. మహిళలు, బాలికలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం అమలు చేశామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పక అమలు చేస్తూ నిరుద్యోగులకు ఇటీవల జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధితో పాటు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి ప్రజలందరి సంపూర్ణ సహకారం అందించాలని ఎమ్మెల్యే కాలువ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కురుబ హనుమంతు, సర్పంచ్ వన్నూరు స్వామి, వీరేశ్,కదిరంపల్లి సోము,కాటా వెంకటేశులు, వన్నూరప్ప, ఎస్సి సెల్ మల్లి, హరిజన ఆనంద్, చిన్ని కృష్ణ, గంగాధర శెట్టి, లచ్చన్న చౌదరి, నాగిరెడ్డిపల్లి హనుమంతు, తిమ్మారెడ్డి, పురుషోత్తం, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ముఖ్యమంత్రి సతీమణి
# కుప్పంలో నాలుగు రోజుల పర్యటన



**కుప్పం - సూర్య వాస్తవం:** కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటన కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సోమవారం కుప్పంకు చేరు కున్నారు.



ఈ సందర్భంగా కుప్పం మండలం మంకలదొడ్డి గ్రామంలో నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటనలో భాగంగా మంగళవారం మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చనున్నట్లు ఆ పార్టీ శ్రేణులు తెలిపాయి. ఈ సమావేశంలో మహిళల సమస్యలు, సంక్షేమం మరియు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్టు తెలిసింది. మహిళల సాధికారతకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై అవగాహన కల్పించనున్నామని ఆ పార్టీ నేతలు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నాలుగు రోజులపాటు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా ఆ పార్టీ నేతలు అధికా రులతో సమీక్ష నిర్వహించారు. సీఎం సతీమణి పర్యటించే రూట్ మ్యాప్‌ను పరిశీలించి, స్థానిక స్థాయిలో అన్ని సదుపాయాలను సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి ఆటంకాలు లేకుండా అధికారులతో, స్థానిక నాయకులతో చర్చించి తగిన సూచనలు చేశారు. నారా భువనేశ్వరి పర్యటనలో భాగంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కార మార్గాలపై చర్చించనున్నారు. ఈ కార్యక్రమం అభ్యంతరం మహిళా సమావేశాలే ప్రధాన ఆకర్షణగా ఉండనున్నట్లు ఆ పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి నేతలు తెలిపారు. కాగా సోమవారం సీఎం సత్యమని మహారా భువనేశ్వరి బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆమెకు కుప్పం నియోజకవర్గ నేతలు ఏర్పాట్లు ఘన స్వాగతం పలికారు.

## ప్రపంచ క్షయ నివారణ దినోత్సవ పోస్టర్లు విడుదల

**- టీబీ ముక్త్ భారత్ అభియాన్‌కు శ్రీకారం**

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లాలో క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, సమర్థవంతమైన చికిత్స అందించడం ద్వారా టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలించి... క్షయ వ్యాధి రహిత జిల్లాగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా, మార్చి 24, 2026 నుండి ప్రారంభమవుతున్న టీబీ ముక్త్ భారత్ అభియాన్ - 100 రోజుల కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం కలెక్టర్ కార్యాలయం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో క్షయ వ్యాధి రహిత ప్రచార పోస్టర్లను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ 100 రోజుల కార్యక్రమాన్ని జిల్లాలో మూడు దశల్లో అమలు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. హై రిస్క్ గ్రామాలు, కాంగ్రిగేట్ ప్రదేశాలు, వల్నరబుల్ వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని స్క్రీనింగ్ నిర్వహించబడుతుంది. ప్రతిరోజు ఒక హై రిస్క్ గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తూ అన్ని గ్రామాలను కవర్ చేయడం లక్ష్యంగా నిర్ణయించారు. శిబిరాల్లో ఛాతీ ఎక్స్-రే సహా అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించబడతాయి. స్క్రీనింగ్ చేసిన ప్రతి వ్యక్తి వివరాలను నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డిఎంహెచ్ఓ డా. లక్ష్మి నరసయ్య, అదనపు డిఎంహెచ్ఓ డా.రాధిక, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

**- రూ.15 వేలు అందజేసిన తరిమెల వంశీ గోకుల్ రెడ్డి**

**శింగనమల- సూర్య వాస్తవం :** శింగనమల మండలం పోతురాజు కాలువ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ నిబద్ధత కలిగిన కార్యకర్త చింత కాయల ప్రతాప్ అకాల మరణం పార్టీ శ్రేణులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. కొన్ని రోజుల క్రితం అనంతపురం నుండి స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా శివపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రతాప్ తీవ్రంగా గాయపడ్డారు. బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మరణించాడు.



ఈ విషాద వార్త తెలిసిన వెంటనే వైఎస్ఆర్సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి స్పందించారు.ప్రతాప్ కుటుంబ సభ్యులకు, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.15,000 నగదును అందజేశారు. కార్యకర్త కుటుంబానికి వైఎస్ఆర్సిపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మరణించిన ప్రతాప్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబం సభ్యులను వైఎస్ఆర్సిపి నాయకులు శెట్టిపల్లి నరసింహారెడ్డి, సర్పంచ్ నాగన్న, శ్రీనివాసులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని పరామర్శించారు.

## విత్తన ఎంపిక సరిగా ఉంటే
# వరిలో బంగారు దిగుబడులు

- డాక్టర్ ఎం.నాగార్జున సాగర్
- రసాయన ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు
- డాక్టర్ ఏ రాజ్ కుమార్
- మట్టి పరీక్షలు, శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు
- వ్యవసాయ నిపుణులు డా. రాజీవనా
- భీమవరం గ్రామంలో 'ఆత్మ' ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం





**పెళ్లకూరు- సూర్య వాస్తవం :** వేసవి కాలంలో వరి సాగుకు సిద్ధమవుతున్న రైతులు సరైన విత్తన రకాలను ఎంపిక చేసుకుని శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే అధిక దిగుబడులు సాధించడమే కాకుండా మెరుగైన ఆదాయం పొందవచ్చని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగార్జునసాగర్ తెలిపారు. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం భీమవరం గ్రామంలో 'ఆత్మ' ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి సాగులో విత్తన రకం ఎంపిక అత్యంత కీలకమని తెలిపారు. స్థానిక వాతా వరణ పరిస్థితులు, నేల లక్షణాలు, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విత్తన రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఎన్ ఎల్ ఆర్--3648, ఎన్ ఎల్ ఆర్--34449, కేఎన్ఎమ్--1638 వంటి వరి రకాలు ఈ ప్రాంతానికి అనుకూలమని తెలిపారు. అలాగే మార్కెట్‌లో డిమాండ్ బట్టి ఎంటియు--1010 రకాన్ని కూడా రైతులు సాగు చేయవచ్చని పేర్కొన్నారు. సరైన విత్తనంతో పాటు సమయానికి నీటి నిర్వహణ, ఎరువుల వినియోగం, పంట సంరక్షణ చర్యలు పాటిస్తే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని వివరించారు. జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం నుండి పాల్గొన్న సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ. రాజకుమార్ మాట్లాడుతూ రైతులు పూర్తిగా రసాయన ఎరువులపై ఆధారపడకుండా సేంద్రియ పద్ధతులను కూడా అనుసరించాలని సూచించారు. పచ్చి రొట్టె ఎరువులు, జీవన ఎరువులు, సేంద్రియ పదార్థాల వినియోగం ద్వారా నేల సారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. అలాగే నానో యూరియా, నానో డి.ఏ.పీ వంటి ఆధునిక ఎరువులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా పంటల పెరుగుదల మెరుగు పడుతుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు ఆసక్తి చూపడం ద్వారా తక్కువ వ్యయంతో ఆరోగ్యకరమైన పంటలు పండించవచ్చని పేర్కొన్నారు.

కేవీకే పెరియవరం శాస్త్రవేత్త డా. రాజీవనా మాట్లాడుతూ రైతులు కనీసం మూడు సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. భూసార పరీక్షా నివేదిక ఆధారంగా ఎరువులను వినియోగిస్తే భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు పంట దిగుబడులు పెరుగుతాయని వివరించారు. అదేవిధంగా వరిలో పాటించాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులు, పంటను ప్రభావితం చేసే తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలపై రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి ఎ. విజయభారతి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న "రైతన్న--మీకోసం" కార్యక్రమం, ఫార్మర్ యాప్ వినియోగం, ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీల ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. ఈ సేవల ద్వారా రైతులు వ్యవసాయానికి సంబంధించిన పలు ప్రభుత్వ పథకాల లబ్ధిని సులభంగా పొందవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ జైతుంబి మాట్లాడుతూ వరిలో ఉపయోగించే బీజామృతం, జీవామృతం, వివిధ రకాల కషాయాలు, పీఎండీఎస్ కిట్లు వంటి ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతులకు వివరించారు.

ఈ పద్ధతులను అనుసరించడం ద్వారా పంట ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వీఏఏ సుమితి, ఏఈఓలు పుట్టయ్య, అశోక్, స్థానిక నాయకులు ప్రసాద్ నాయుడు, ఉదయ్ నాయుడు, మురళీ నాయుడు, మాధవరెడ్డి, శేఖర్ నాయుడు, బీజేపీ మండల అధ్యక్షుడు నరసింహులు తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణా కార్యక్రమాన్ని ఆసక్తిగా విన్నారు.


# భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు రావాలి

**కణేకల్ - సూర్య వాస్తవం:** విప్లవ వీరుడు భగత్ సింగ్ జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా కణేకల్ పట్టణంలోని డా. బీఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలలో సోమవారం ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. పీడీఎస్యూవిద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పీ డీఎస్యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ, బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది యువకులు, విద్యార్థులు తమ ప్రాణాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. వారిలో భగత్ సింగ్, రాజ్ గురు,




సుఖదేవ్ వంటి మహానుభావులు అగ్రగణ్యులని అన్నారు. 1931 మార్చి 23న ఈ ముగ్గురు విప్లవ వీరులను బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష అమలు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. దేశ విముక్తి కోసం ఎన్ని సార్లైనా ఉరి తాళ్లను పూలమాలలుగా స్వీకరిస్తానని భగత్ సింగ్ ప్రకటించిన ధైర్యసాహసాలు యువతకు ఆదర్శమని చెప్పారు. భగత్ సింగ్ మార్క్సిజం భావజాలాన్ని అవలంబించి, శ్రామిక వర్గ విప్లవం ద్వారానే నిజమైన స్వాతంత్ర్యం సాధ్యమని పేర్కొన్నారని తెలిపారు. సమానత్వం, దోపిడీ లేని సమాజం నిర్మాణమే ఆయన లక్ష్యమని వివరించారు. విద్యార్థులు భగత్ సింగ్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూనాయకులు సురేష్, పవన్, వనిచంద్ర, వంశీ, ఆనంద్, శశి, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 30నే 'పెద్ది' విడుదల




రామ్‌చరణ్ కథానాయకుడిగా నటించిన సినిమా 'పెద్ది' ఏప్రిల్ 30వ తేదీనే విడుదల కానుంది. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదట్లో ప్రకటించిన విధంగానైతే ఈనెల 27న విడుదల కావాల్సిన సినిమా ఏప్రిల్ 30కి వాయిదా పడింది. తాజాగా మళ్లీ వాయిదా పడుతుందనే ఊహాగానాలు సోషల్‌మీడియాలో వస్తుండటంతో చిత్ర యూనిట్ స్పందించింది. టీజర్ ఈనెల 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలవుతోందని క్లారిటీ ఇచ్చింది. సినిమా విడుదలపై ఎలాంటి అపోహాలు నమ్మొద్దని కోరింది. 27న విడుదల చేసే టీజర్‌తో రిలీజ్ డేట్ ఏప్రిల్ 30న అని కన్ఫర్మేషన్ ఇస్తామని పేర్కొంది. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలు బాగా ట్రెండింగ్‌లో ఉన్నాయి.

# మేలో 'గాయపడ్డ సింహం'!




'తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రలో కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'గాయపడ్డ సింహం' సినిమా తెరకెక్కుతోంది. సోమవారం ఈ సినిమా విడుదల తేదీని వెల్లడించారు. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం పేర్కొంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి దిల్‌రాజు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 'ఈ సినిమా కాన్సెప్ట్ చాలా బాగుంది. అందుకే ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని ఇందులో భాగమయ్యా. మే 1న ఈ సినిమా విడుదల చేయాలని నిర్ణయించా. కాకపోతే కండిషన్స్ అప్లై.. ఏపిల్ 30న 'పెద్ది' విడుదల ఉంది. అది రిలీజ్ అయితే ఈ సినిమా విడుదల తేదీ మార్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నా. అపుడు ఒక వారం వాయిదా వేసుకునే అవకాశాలు ఉన్నాయి' అని దిల్‌రాజు చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం వల్ల ఓ యువకుడి జీవితం ఎలా మారింది? ఎలాటి ఇబ్బందులు పడాల్సివచ్చింది? అన్న కథాంశంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగ జీవితాలను ప్రతిబింబించేలా ఈ సినిమా తెరకెక్కినట్లు తెలుస్తోంది. ఇందులో తరుణ్ భాస్కర్‌కు జోడీగా ఫరియా అబ్దుల్లా నటిస్తున్నారు.

# మళ్లీ పెళ్లి కచ్చితంగా.. కానీ అప్పుడే కాదు!



మెగా డాటర్ నటి నిహారిక కొణిదెల వైవాహిక జీవితం గురించి తెలిసిందే. చైతన్య జొన్నలగడ్డతో వివాహ బంధం ముగిసిన తర్వాత? నిహారిక పూర్తి దృష్టిని కెరీర్‌పై మళ్లించి నిర్మాతగా బిజీ అయింది. వెబ్ సిరీస్ నిర్మాణంతో పాటు సినిమాలను యాక్టివ్‌గా ప్రొడ్యూస్ చేస్తుంది. యధావిధిగా బుల్లి తెర ఎంటర్ టైన్ మెంట్ షోల్లోనూ పాల్గొంటుంది. అయితే నిహారిక రెండవ పెళ్లి నెట్టింట చర్చ అంతే కామన్ గా మారింది. ఈ నేపథ్యంలో తాజాగా పెళ్లి గురించి వస్తోన్న వార్తలపై స్పందించింది. -భవిష్యత్తులో మళ్లీ పెళ్లి ఖచ్చితంగా చేసుకుంటాను. కానీ అప్పుడే కాదు- అని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి తన ప్రాధాన్యత కేవలం సినిమా నిర్మాణం ,నటనపైనే ఉందని నిహారిక తెలిపారు. -ప్రతి ఒక్కరూ పెళ్లి అనేది జీవితాంతం ఉండాలని కోరుకుంటారు. కానీ కొన్నిసార్లు పరిస్థితులు మనం ఊహించినట్లు ఉండవని- తన గత అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. ఒక రిలేషన్‌షిప్ వర్కౌట్ కాకపోవడానికి అనేక కారణాలు ఉంటాయని, ప్రస్తుతానికి తాను ఆ చాప్టర్ నుంచి బయటపడి కెరీర్ గ్రాఫ్‌ను పెంచుకునే పనిలో ఉన్నానని పేర్కొన్నారు. -పిల్లలను కనాలనే కోరిక తనకు ఉందని, దాని కోసం పెళ్లి అనేది తప్పనిసరి అని సరదాగా వ్యాఖ్యానించారు.

అయితే ఆ సమయం ఎప్పుడు వస్తుందనేది ఇప్పుడే చెప్పలేనని కాలమే అన్ని నిర్ణయిస్తుంది- అని ఆసక్తికర సమాధానమిచ్చారు. సరైన వ్యక్తి దొరికినప్పుడు ఖచ్చితంగా మళ్ళీ వైవాహిక బంధంలోకి అడుగుపెడతానని హింట్ ఇచ్చారు. అలాగే ఇంట్లో తన నిర్ణయాలకు తండ్రి నాగబాబు, అన్నయ్య వరుణ్ తేజ్ పూర్తి మద్దతు ఇస్తారని నిహారిక చెప్పుకొచ్చారు. అన్నయ్య వరుణ్ తేజ్, వదిన లావణ్య త్రిపాఠిల వివాహ బంధాన్ని చూస్తుంటే సంతోషంగా ఉంటుందన్నారు. తన విషయంలో కూడా అంతా మంచే జరుగుతుందని ఆమె నమ్మకం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ను తాను పెద్దగా పట్టించుకోనని, తన వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తానని ధీటుగా సమాధానమిచ్చారు. త్వరలోనే స్థిరపడాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు



# హాకీ ఉత్తమ అవార్డు రేసులో
# హార్దిక్, సుఖ్‌జీత్, సలీమా, సవిత




**- 32మందితో షార్ట్‌లిస్ట్**

**- 2025 ఏడాదికి హాకీ ఇండియా అవార్డు నామినీ జాబితా విడుదల**

భువనేశ్వర్: 2025 ఏడాదికి హాకీలో ఉత్తమ ఆటగాళ్లకు అందజేసే అవార్డుల కోసం నామినేషన్ల షార్ట్‌లిస్ట్‌ను హాకీ ఇండియా(హెచ్‌ఐ) ప్రకటించింది. హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కే సోమవారం ఒక ప్రకటనలో 32మంది ఆటగాళ్ల పేర్లతో షార్ట్‌లిస్ట్‌ను విడుదల చేశారు. 2025 ఏడాదికి పురుషుల ఉత్తమ అవార్డుకు కేటగిరీ కోసం హార్దిక్, సుఖ్‌జీత్, మహిళల విభాగంలో సలీమా, సవిత రేసులో ఉన్నారు. గత ఏడాది జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన భారత పురుషుల హాకీ జట్టు ఆటగాళ్లతోపాటు హాకీ ప్రపంచకప్‌లో కాంస్య పతకం సాధించిన భారత పురుషుల యువ జట్టును కూడా ఘనంగా సన్మానించనున్నట్లు దిలీప్ టిర్కే ఆ ప్రకటనలో తెలిపారు. హాకీ ఇండియా వార్షిక అవార్డుల ప్రధానోత్సం శుక్రవారం జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఇక స్టార్ మిడ్‌ఫీల్డర్ హార్దిక్ సింగ్, ఫార్వర్డ్ విభాగంలో సుఖ్‌జీత్ సింగ్‌తోపాటు సంజరు, డిఫెండర్ అభిషేక్ హాకీ ఇండియా బల్బీర్ సింగ్ సీనియర్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు రేసులో ఉన్నారు. ఇక మహిళల కేటగిరీలో సలీమా తేతే, నవ్‌నీత్ కౌర్, లాల్‌రిమిసిమితోపాటు గోల్ కీపర్ సవిత పునియా టాప్ కేటగిరీ అవార్డు రేసులో నామినేషన్లను దాఖలు చేశారు. పై కేటగిరీలతోపాటు అండర్-21 పురుషుల విభాగంలో జుగ్రాజ్‌సింగ్ అవార్డ్ ఫర్ అప్‌కమింగ్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు రేసులో ఉన్నారు. ఇక మహిళల విభాగంలో అసుంతా లక్రా వర్ధమాన క్రీడాకారిణి అవార్డు రేసులోకి వచ్చారు. ఎనిమిది విభాగాలకు సంబంధించి మొత్తం 32మందితో నామినీల తుది షార్ట్‌లిస్ట్ తయారైంది. అలాగే ప్రతిష్టాత్మక విజయానికి దక్కే రాష్ట్రపతి పురస్కారం మరియు జట్టుకు అమూల్యమైన సేవలు అందించినందుకు జమన్‌లాల్ శర్మ పురస్కారం కూడా క్రీడాకారులకు అందజేయడం జరుగుతుంది. అలాగే ఉత్తమ అంపైర్, అంపైర్ మేనేజర్ ఆఫ్ ది ఇయర్, టెక్నికల్ అఫీషియల్ ఆఫ్ ది ఇయర్, బెస్ట్ మెంబర్ యూనిట్ అవార్డులను కూడా అందజేయడం జరుగుతుంది.

2025 ఏడాదికి హాకీ ఉత్తమ అవార్డుల రేసులో ఉన్న ప్లేయర్లు...

బల్జీత్ సింగ్ అవార్డు(గోల్‌కీపర్ ఆఫ్ ది ఇయర్): ప్రిన్స్‌దీప్ సింగ్, కృషన్ బహదూర్ పాఠక్, బిచ్ఛుదేవి ఖరిబాన్, సూరజ్ కర్కేరాస

పర్గత్ సింగ్ అవార్డు(డిఫెండర్ ఆఫ్ ది ఇయర్) : సంజరు, అమిత్ రోహిదాస్, జుగ్‌రాజ్ సింగ్, హర్మన్‌ప్రీత్ సింగ్.

అజిత్‌పాల్ సింగ్ అవార్డు(మిడ్ ఫీల్డర్ ఆఫ్ ది ఇయర్): హార్దిక్ సింగ్, సుమిత్, రాజ్‌కుమార్ పాల్, నీలకంఠ శర్మ.

ధన్‌రాజ్ పిళ్లే అవార్డు(ఫార్వర్ ఆఫ్ ది ఇయర్): సుఖ్‌జీత్ సింగ్, అభిషేక్, నవ్‌నీత్ కౌర్, షీలానంద్ లక్రా.

అసుంత లక్రా అవార్డు(వర్ధమాన ప్లేయర్ ఆఫ్ ది ఇయర్(మహిళల అండర్-21): సాక్షీ రాణా, జ్యోతి సింగ్, సునెలితా టొప్పో, కనిక సివాచ్.

జుగ్‌రాజ్ సింగ్ అవార్డు(వర్ధమాన ప్లేయర్ ఆఫ్ ది ఇయర్(పురుషుల అండర్-21) : ప్రిన్స్‌దీప్ సింగ్, మన్మీత్ సింగ్, అన్మోల్ ఎక్కా, అర్ష్‌దీప్ సింగ్.

బల్బీర్‌సింగ్ సీనియర్ అవార్డు(మహిళల కేటగిరీ): నవ్‌నీత్ కౌర్, సలీమా తేతే, లాల్‌రిమి సిమి, సవిత పునియా.

బల్బీర్‌సింగ్ సీనియర్ అవార్డు(పురుషుల కేటగిరీ):హార్దిక్ సింగ్, సుఖ్‌జీత్ సింగ్, సంజయ్, అభిషేక్.

# లక్నో, గుజరాత్‌లకు కలిసొచ్చేనా..?

**- 2022, 2023 సీజన్‌లలో ఎదురులేని జట్లు**

**- 2024, 2025లో ఘోర వైఫల్యం**

**- 28నుంచి ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్-19 ప్రారంభం**

అహ్మదాబాద్: 2022 నుంచి ఐపిఎల్‌లో ఆడే జట్ల సంఖ్యను 8నుంచి 10కి పెంచడంతో కొత్తగా లక్నో సూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ అరంగేట్రం చేశాయి. అరంగేట్రం, ఆ తర్వాత సీజన్‌లలో సత్తా చాటిన ఈ జట్లు 2024, 2025 సీజన్‌లలో నిరాశపరిచాయి. 2022 సీజన్ టైటిల్‌ను చేజిక్కించుకున్న గుజరాత్ జట్టు ఆ తర్వాత ఏడాది 2023లో ఫైనల్లో ఓడి రన్నరప్‌కే పరిమితమైంది. సీజన్-15లో గుజరాత్ టైటాన్స్ జట్టులో జోస్ బట్లర్ దుర్భేధ్యఫామ్‌తో ఒంటిచేత్తో మ్యాచ్‌లను ముగించి గుజరాత్‌కు టైటిల్‌ను సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. తమ తొలి సీజన్‌లోనూ గుజరాత్ టైటాన్స్ చాంపియన్‌గా నిలిచి ఔరా అనిపిస్తే.. లక్నో ప్లేఆఫ్స్‌కు చేరి ఆకట్టుకుంది. 2023 సీజన్‌లోనూ లక్నో జట్టు మరోసారి ప్లేఆఫ్స్‌కు చేరినప్పటికీ తుదిపోరుకు అర్హత సాధించడంలో విఫలమైంది. 2024 సీజన్‌లో లీగ్ దశకే పరిమితమైన లక్నో 2025లో కెప్టెన్‌ను మార్చినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో గత సీజన్‌లోనూ పంత్ కెప్టెన్సీలోని లక్నో సూపర్‌జెయింట్స్ జట్టు లీగ్ దశలోనే వెనుదిరిగింది. అయితే ఈ సీజన్‌లో మాత్రం గత అనుభవాలను తిరగరాస్తూ సమష్టి ప్రదర్శనతో సత్తా చాటాలని పంత్ సేన పట్టుదలతో ఉంది. మిగతా జట్లతో పోలిస్తే ప్లేయర్ల గాయాల బాధ లేకపోవడం ఒకింత ఊరటనిచ్చే అంశమని చెప్పొచ్చు. షమీ, నోర్జే, మోసిన్ ఖాన్, ఆవేశ్‌ఖాన్, మయాంక్ యాదవ్ లాంటి పేసర్లు ప్రత్యర్థి వెన్నులో వణుకు పుట్టించగలరు. ఐపీఎల్ 19వ సీజన్ ఆరంభం కానున్న నేపథ్యంలో లక్నో బలాలు, బలహీనతలపై ఒక లుక్కేద్దాం. లక్నో జట్టులో హార్డ్‌హిట్టర్లకు కొదువలేదు. పొట్టి ఫార్మాట్‌లో తమ దూకుడైన బ్యాటింగ్‌తో మ్యాచ్ ఫలితాన్ని ఒంటిచేత్తో మార్చే శక్తి ఉన్న ప్లేయర్లు లక్నో సొంతం. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌పై తమదైన ఆటతీరుతో ముద్రవేసిన మార్కరమ్, జోష్ ఇంగ్లిస్, నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్ లక్నోకు కొండంత బలం. వీరిలో ఏ ఒక్కరు నిలదొక్కుకున్న మ్యాచ్ ఫలితం మారినట్లే.



# శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని పథకానికి రూ.11 లక్షల విరాళం



**శ్రీ సత్యసాయి బ్యూరో – సూర్య వాస్తవం :** టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి అహ్మదాబాద్‌కు చెందిన హరిహంట్ డైస్టఫ్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు సోమవారం రూ.11 లక్షల విరాళాన్ని అందించినట్లు తిరుపతికి చెందిన వై.రాఘవేంద్ర తెలిపారు. టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు విభాగాలకు తమ వంతు రుణం తీర్చుకోవాలని ఉద్దేశంతో ఈ నగలు మొత్తాన్ని డీడీల రూపంలో అందజేసినట్లు ఆయన తెలిపారు.పేద రోగులకు వైద్య సేవలకు ఉపయోగించాలనే సంస్థ ప్రతినిధుల కోరిక మేరకు తిరుపతికి చెందిన వై. రాఘవేంద్ర ఈ విరాళాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం పరిపాలన భవనంలో ఈవో రవిచంద్రకు అందజేశారు. తిరుపతిలోని పరిపాలన భవనంలోని ఈవో ఛాంబర్‌లో టీటీడీ ఈవో ఎం. రవిచంద్రను కలిసి రూ.11 లక్షల డీడీని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో దాతలకు ధన్యవాదాలు తెలియజేసి, వారి సేవాభావాన్ని అభినందించారు. రాఘవేంద్ర ఇప్పటికే చాలాసార్లు టీటీడీ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న వివిధ విభాగాలకు దాతల నుంచి పెద్ద మొత్తంలో విరాళాలను ఇప్పించి తన వంతు సేవ భావాన్ని వ్యక్తం చేస్తున్నారు. కలియుగ వైకుంఠ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి తాను ఎంత సేవ చేసినా తక్కువేనని రాఘవేంద్ర పేర్కొన్నారు. ఆ దేవదేవుడి సేవలో నిత్యం నేను ఉంటూ ఆయనకు సేవ చేస్తూనే ఉంటానని అన్నారు.

# స్నపన తిరుమంజనం ఉత్సవంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**శ్రీ సత్యసాయి బ్యూరో – సూర్య వాస్తవం :** శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన స్నపన తిరుమంజనం కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపైన, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ఎల్లప్పుడు ఉండాలని ఆమె ఆకాంక్షించారు. శ్రీ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరో 20 ఏళ్లు కొనసాగాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరుకున్నారు. అంతకు ముందు శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి పవిత్ర బ్రహ్మోత్సవాలలో భాగంగా స్నపన తిరుమంజనం ఉత్సవం ( 16 రోజుల పండుగ ) సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఏర్పాటుచేసిన ,స్నపన తిరుమంజన ఉత్సవ ఉభయదారులు విష్ణు వర్ధన్ రెడ్డి ఆత్మీయ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుట్టపర్తి ఎమ్మెల్యేతో పాటు నియోజవర్గ కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.ఆలయ పూజారులు వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ఆమడ దూరంలో సింహాద్రిపురం పోలీస్ స్టేషన్

**- ఖాళీగా ఉన్న ఎస్ఐ నియామకం,**
**అరకొర సిబ్బందితో అంతంత మాత్రం సేవలు**

**సింహాద్రిపురం – సూర్య వాస్తవం :** సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌లో ఖాళీగా ఉన్న ఎస్ఐ పోస్టు, అరకొర సిబ్బందితో శాంతి భద్రతల పరిరక్షణకు అంతరాయం ఏర్పడుతోందని మండల ప్రజలు వాపోతున్నారు. పులివెందుల నియోజకవర్గం సింహాద్రి పురం మండల పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో గత కొద్ది కాలంగా సిబ్బంది కొరత కారణంగా సమస్యల పరిష్కారంలో ఆలస్యం అవుతుందని పలువురు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఇటీవల జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అవినీతి నిరోధక శాఖ దాడులలో నిందితునిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై అనిల్ కుమార్ విఆర్‌కు బదిలీ అయ్యారు. కాగా స్టేషన్ సిబ్బంది రికార్డ్స్ మెయింటెనెన్స్ కార్యక్రమాలకు ప్రాధాన్యతనుస్తూ తమ విధులు నిర్వహిస్తుండగా ప్రధానమైన శాంతి భద్రతల పరిరక్షణ ప్రజల సమస్యల పరిష్కారం ఆలస్యమవుతుంది. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సింహాద్రిపురం మండల పరిధిలో అనేక సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నటువంటి నేపథ్యంలో ఉన్నతాధికారులు సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐని నియమించాలని ప్రజలు వాపోతున్నారు.




# నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- రూ.16 వేలు అనధికారికంగా ఉన్న డబ్బు స్వాధీనం
- ఫోన్ పే ట్రాన్సాంక్షన్ గుర్తించిన ఏసీబీ అధికారులు
- కార్యాలయంలో ముగ్గురు అనధికార సిబ్బందిని గుర్తించిన ఏసీబీ
- 12 మంది డాక్యుమెంటరీ రైటర్లు ఎల్లవేళలా ఫోన్ పే ద్వారా ట్రాన్సాక్షన్స్
- సబ్ రిజిస్ట్రార్‌కు రూ. 37 వేలు పంపిన స్క్రీన్ షాట్‌లో దొరికిన వైనం..
- అండర్ వ్యాల్యూ వేసి ప్రభుత్వానికి ట్యాక్స్ కొట్టిన వైనం - ఏసీబీ డీఎస్పీ సోమన్న






**నంద్యాల– సూర్య వాస్తవం:** ఏ కార్యాలయం చూసినా ఏమున్నది గర్వకారణం... అందందు వెతికిన అవినీతి బయట పడుతూ ఉండటం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలను బట్టి అవినీతి జిల్లా స్థాయిలో ఏ మేర పాతుకు పోయిందో తెలుస్తుంది. అవినీతి అధికారుల భరతం పట్టేందుకు ఏసీబీ అధికారులు ప్రత్యేక దాడులు చేస్తున్న విషయం విధితమే. ఇటీవల కాలంలో నంద్యాల జిల్లాలో ఆళ్లగడ్డ డోన్ ఆత్మకూరు, జూపాడు బంగ్లా వంటి ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ ఉద్యోగులపై ఏసీబీ అధికారులు దాడులు చేసిన సంఘటనలు జరిగాయి. ఆ సంఘటనలు మరువకముందే సోమవారం నంద్యాల జిల్లా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు డిఎస్పి సోమన్న ఆధ్వర్యంలో ఆకస్మిక దాడులు చేపట్టారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. చెయ్యి తడపందే ఆ కార్యాలయంలో పనులు జరగవు అనే నానుడి ఉంది. బల్ల కింద సొమ్ము పెడితేనే ఆ కార్యాలయంలో ఏ పనైనా జరుగుతుంది. దొంగ రిజిస్ట్రేషన్లు కూడా చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవినీతికి నిలయంగా మారిన సబ్ రిజిస్టర్ కార్యాలయం పై జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర ఉన్నతాధికారులకు ఏసీబీ అధికారులకు పలు ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల మేరకు ఏసీబీ డీఎస్పీ సోమన్న సోమవారం ఆకస్మికంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం పై దాడులు చేపట్టారు. సోమన్న తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ తో పాటు పలువురు వద్ద సొమ్ము అనాథరైజ్డ్ గా అనధికారికంగా దొరికిందని చెప్పారు. హుస్సేన్ పీరా అనే వ్యక్తి వద్ద 10,100 రూపాయలు, జనార్ధన అనే వ్యక్తి టేబుల్ దగ్గర 3500 రూపాయలు, మరొక వ్యక్తి దగ్గర 250 రూపాయలు దొరికాయి అన్నారు. జిల్లా కేంద్రమైన సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఫోన్ పే ట్రాన్సాక్షన్స్ కూడా వేల రూపాయల్లో జరిగినట్లు స్క్రీన్ షాట్ ద్వారా మేము గుర్తించామని ఏసీబీ డిఎస్పి సోమన్న తెలిపారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ ఓ వ్యక్తి నుంచి 37 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా సబ్ రిజిస్టర్ చేరాయని ఆ స్క్రీన్ షాట్ ని కూడా మేము తీసుకు న్నామన్నారు. లోతుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. వీటితోపాటు చాలా సొమ్ము ఫోన్ పే ట్రాన్సాక్షన్స్ జరిగిందని వాటన్నిటిని కూడా లెక్క కడుతున్నామన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అనధికారికంగా ముగ్గురు ప్రైవేటు వ్యక్తులను నియమించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వారిని నియమిం చుకోకూడదు అన్నార. వీరి ద్వారానే వారు సొమ్మును ట్రాన్సాక్షన్ చేస్తున్నారని తెలిసిందన్నారు. వీరి ముగ్గురి ద్వారా డబ్బు కలెక్ట్ చేసుకోవడం అధికారులకు పంపటం జరుగు తుందన్న పలు ఫిర్యాదులు మాకందాయి. ప్రైవేటు వ్యక్తులను సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అనధికారికంగా నియ మించుకోకూడదు. కానీ ఇక్కడ నియమిం చుకోవటంలో ఉన్న అంతర్థానం పరమార్థం మేము గ్రహించామన్నారు. అనదికార వ్యక్తుల పేర్లను కూడా తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మేము దాడులు చేసినప్పుడు 12 మంది డాక్యుమెంటరీ రైటర్స్ కార్యాలయంలో ఉండటం పలు అనుమానాలకు తావి స్తోందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంటరీ రైటర్లు ఉండకూడదు అన్నారు.ప్రభుత్వం అంత ఆన్లైన్ ట్రాన్సాక్షన్ పెట్టినప్పటికీ కార్యాలయంలోనే వీరు ఉండటం అందులో ఉన్న గూడార్థం ఏమిటో మేము గ్రహించగలమన్నారు. కమర్షియల్ బిల్డింగ్ ను రెసిడెన్షియల్ బిల్డింగ్ గా చూపించి అండర్ వేల్యూషన్ సర్టిఫికెట్ ద్వారా ప్రభుత్వానికి రావలసిన ట్యాక్స్‌ని లక్షలాది రూపాయలు ఎగ్గొట్టుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయన్నారు.తప్పుడు డాక్యుమెంట్ల ద్వారా రిజిస్ట్రేషన్ కూడా వేలాది రూపాయలు తీసుకుని చేస్తున్నారని ఆరోపణలు ఈ కార్యాలయం పై వచ్చాయన్నారు. జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో సురేఖ అనే జూనియర్ అసిస్టెంట్ మహిళ కు కూడా కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ అయిన హుస్సేన్ పీరా అనే వ్యక్తి ఫోన్ పే ద్వారా ట్రాన్సాక్షన్స్ చేపట్టాడని చెప్పారు. వీటన్నిటిని కూడా కూలంకషంగా పరిశీలించి దర్యాప్తు జరుపు తున్నామన్నారు. మొత్తం పై సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఇంకా లోతుగా విచారణ చేస్తున్నట్లు డిఎస్పి సోమన్న తెలిపారు. ఓ పక్క సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ దాడులు జరుగుతుంటే డాక్యుమెంటరీ రైటర్లు అన్ని షాపులను మూసివేయడం విశేషం.ప్రభుత్వ సీనియర్ లెక్చరర్లు పంచాయతీ దారుల సమక్షంలో ఏసీబీ సిబ్బంది పంచనామా చేస్తున్నారు. కెసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు తెలిపారు.

# శ్రీ రామాలయ నిర్మాణానికి భూమి పూజ

**- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి – సూర్య వాస్తవం:** రాయచోటి నియోజకవర్గం, చిన్నమండెం మండలం, గ్రామ పంచాయతీ కలిబండ పరిధిలోని కోళ్లవాండ్లపల్లి నందు శ్రీ రామాలయం దేవస్థానానికి నూతన ఆలయ భూమిపూజ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి కి పురోహితులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 20 లక్షల రూపాయల నిధులతో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఈ గుడిని అతి త్వరలో నిర్మాణం పూర్తి చేసి గ్రామస్తులు యొక్క వినియోగం కోసం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మూగిరెడ్డప్ప, పెద్దిరెడ్డి, రాజు, మండల గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ



**నల్లచెరువు – సూర్య వాస్తవం :**శ్రీ సత్య సాయి జిల్లా మండల కేంద్రంలోని బస్టాండ్ మూడు రోడ్ల కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లు టిడిపి కన్వీనర్ రాజశేఖర్ బాబు మాజీ ఎంపీపీ మహబూబ్ కార్యక్రమానికి విచ్చేసి నూతన విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ నిర్వహించారు. రాజశేఖర్ బాబు మాట్లాడుతూ కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నూతన విగ్రహానికి అన్ని విధాలా సహక రిస్తా రని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వర్ల భరత్ కుమార్, నల్ల చెరువు సర్పంచ్ పంచరత్నమ్మ నాగబయప్ప, తిరుపాల్, అంజనప్ప, రమణ, ఆంజనే యులు, ఈవి రమణ, రామాంజులు, తిమ్మయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దాడి కేసులో 12 మందికి జైలు శిక్ష, జరిమానా




**వేంపల్లె – సూర్య వాస్తవం:**

వేంపల్లి యూ/జీ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దాడి కేసులో 12 మంది నిందితులకు పులివెందుల కోర్టు శిక్ష విధించింది. క్రైం నంబర్ 362/2018, యూ/ఎస్ 448, 323, 506 ఆర్/డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ల కింద నమోదైన ఈ కేసులో ఫిర్యాదిదారుడు చెన్నుపల్లి ఫక్రుద్దీన్ (60), పులివెందుల రోడ్, వేంపల్లి టౌన్ నివాసి. మసీదు కాంప్లెక్స్‌లో ఒక గదిని అద్దెకు తీసుకుని వ్యాపారం నిర్వహిస్తున్న ఫక్రుద్దీన్ అద్దె చెల్లింపుల విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో నిందితులైన చింతకాయల హుస్సేన్ భాష, సయ్యద్ మహమ్మద్ రఫీ, మంగపట్నం షేక్ హాలీఫ్ హుస్సేన్, షేక్ ఖాధర్ భాష, బేసారి షేక్షా వల్లి, షేక్ ఖాధర్ భాష, సయ్యద్ కరీముల్లా, దావూభాయ్ రహీం భాష, షేక్ నయాంతుల్లా, షేక్ కరీముల్లా, షేక్ పీరాన్ సాబ్, అబ్దుల్ సిద్దిక్ అనే 12 మంది అక్రమంగా షాపులోకి ప్రవేశించి అతనిపై దాడి చేసి, బెదిరించి, షాపులోని సామగ్రిని బయటకు విసిరివేసినట్లు ఫిర్యాదు నమోదైంది.

ఈ మేరకు వేంపల్లి యూ/జీ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. చలపతి కేసు విచారణ పూర్తి చేసి చార్జ్ షీట్‌ను కోర్టుకు సమర్పించారు. పై అధికారుల ఆదేశాల మేరకు కోర్టు కానిస్టేబుల్ ద్వారా సాక్షులను సమయానికి హాజరుపరచడం జరిగింది. ఈ కేసులో ప్రభుత్వ తరఫున ఏపీపీ జి. మధుసూధన్ ఆచారి వాదనలు వినిపించగా, పులివెందుల జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం. చంద్రశేఖర్ రెడ్డి తీర్పు వెలువరించారు. నిందితులైన 12 మందికి ఒక్కొక్కరికి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్షతో పాటు రూ. 2,000 చొప్పున జరిమానా విధించారు. మొత్తం జరిమానా రూ. 24,000గా నిర్ణయించారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS
ADDRESS : Md.SHAFI AHMED, SEETAL APARTMENT, TF2 LABBIPETA VIJAYAWADA, BESIDE DR.Y.V.RAO HOSPITAL
ANDHRA PRADESH - 515001. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )